

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## నేడు కలెక్టరేట్‌లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ నిర్వహణ

- పిజిఆర్ఎస్‌లో మహిళలకు ప్రత్యేక కౌంటర్లు
- అర్జీదారులకు, ఆధునిక వసతులు - జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల



**నెల్లూరు కలెక్టరేట్, నవంబర్ 16, ప్రభాతవార్త** ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను ఈ సోమవారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణం నందు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల తెలిపారు. ఈ మేరకు ఆయన ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. అర్జీదారులు తమ అర్జీలను అధికారిక వెబ్‌సైట్ మీకోసం.ఏపి.జిఓవి.ఇన్ ద్వారా నమోదు చేసుకోవచ్చును. అర్జీ స్థితి లేదా ఇతర వివరాలకు సంబంధించి సమాచారం కోసం నేరుగా 1100 కాల్ సెంటర్‌ను సంప్రదించవచ్చును.

**పిజిఆర్ఎస్‌లో మహిళలకు వికలాంగులకు ప్రత్యేక కౌంటర్లు**

పిజిఆర్ఎస్ కార్యక్రమం సజావుగా సాగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. వీటిలో సహాయకులతో కూడిన అర్జీ స్వీకరణ కౌంటర్లు, రిసెప్షన్ సదుపాయం, జిల్లా మరియు మండల స్థాయి అధికారుల హాజరు, వికలాంగులకు ప్రత్యేక సదుపాయాలు, తాగునీటి సౌకర్యం, అర్జీల పర్యవేక్షణ తదితర ఏర్పాట్లు చేయడమైనది. అర్జీదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని కలెక్టర్ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## శ్రీవిజయ గణపతి, నాగేంద్రస్వామి, శ్రీ మహాలక్ష్మమ్మ

విగ్రహా ప్రతిష్టా మహోత్సవంలో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి దంపతులు





**సంగం నవంబర్ 16 ప్రభాతవార్త** సంగం మండలం పడమటిపాళెం గ్రామంలో ఆదివారం జరిగిన శ్రీవిజయ గణపతి నాగేంద్రస్వామి , శ్రీ మహాలక్ష్మమ్మ అమ్మవారి దేవత చతుర్భక్షు గమిళ దేవతల నూతన విగ్రహా ప్రతిష్ఠ మహోత్సవం లో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీదర్‌రెడ్డి, సతీమణి సుజిత, నెల్లూరు రూరల్ టిడిపినాయకులు కోటంరెడ్డి గిరిదర్‌రెడ్డి, కోటంరెడ్డి బాలకృష్ణారెడ్డి, కోటంరెడ్డి పద్మ పాల్గొన్నారు. పూజా కార్యక్రమాలను బ్రహ్మశ్రీ పిరాట్ల వెంకటేశ్వర్లు శర్మ,బ్రహ్మశ్రీ మల్లవరపు వెంకట శివప్రసాద్ శర్మ ప్రతిష్టా కార్యక్రమాలు నిర్వహించారు .ఉదయం ప్రాతః కాల పూజ,దీక్షా హోమము,ప్రతిష్టా హోమాంగ,శాంతి, పౌష్టిక మూల మంత్ర హోమములు, యంత్ర ప్రతిష్ట, బింబ కళాన్యాసము,బలి ప్రధానములు, పూర్ణాహుతి సర్వదర్శనము, ఆశీర్వచనం నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్నదాన దాతలుగా కోటంరెడ్డి గిరిదర్‌రెడ్డి, సరిత వ్యవహారించారు. పెద్దఎత్తున గ్రామ ప్రజలు, మండలంలోని ప్రజలు పాల్గోన్నారు.

## గ్రామాల అభివృద్ధే మా లక్ష్యం: రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి



**నెల్లూరు రూరల్, నవంబర్ 16, ప్రభాతవార్త** నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని ములుమూడి గ్రామంలో చంద్రన్న విద్యుత్ వెలుగుల కార్యక్రమాన్ని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డితో కలిసి ఆదివారం ప్రారంభించారు. రాజకీయ చైతన్యానికి మారుపేరు ములుమూడి గ్రామమని అభివర్ణించిన ఎమ్మెల్యే.. గత మూడు ఎన్నికల్లో తనకు భారీ మెజార్టీ అందించిన ఈ గ్రామ ప్రజలపై తాను ఎప్పటికి ఉండే అనురాగం, విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. నన్ను అక్కున చేర్చుకున్న ఈ గ్రామం నా గుండెల్లో ఎప్పటికి ఉంటుందని అన్నారు. ఎన్నికల వేళ మాత్రమే పార్టీ జెండాలు ప్రదర్శించాలి కాని ఎన్నికలు లేనప్పుడు అందరూ ఒక్క కుటుంబంలా కలిసికట్టుగా ఉండాలని ప్రజలకు సూచించారు. ఏవైనా సూచనలు, సలహాలు ఉంటే నేరుగా తనకు తెలియజేయాలని గ్రామస్తులను కోరారు. పొట్టేపాళెం-ములుమూడి మధ్య బ్రిడ్జిలు ఈ ప్రాంత ప్రజల చిరకాల కోరిక అని పేర్కొంటూ.. ములుమూడి కలుజు మీద బ్రిడ్జి కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. గ్రామాల అభివృద్ధే తన ప్రధాన లక్ష్యం అని తెలిపారు. ఈ అభివృద్ధి ప్రయాణంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువనేత నారా లోకేష్, జిల్లా మంత్రులు పొంగూరు నారాయణ, ఆనం రామనారాయణరెడ్డి, పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అందరూ రూరల్ అభివృద్ధికి మద్దతు ఇస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు ఇందుపూరు శ్రీనివాసులురెడ్డి, శ్రీవేదగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం చైర్మన్ ఇందుపూరు అచ్యుత్‌రెడ్డి, నెల్లూరు మార్కెటింగ్ కమిటీ చైర్మన్ మనుబోలు శ్రీధర్‌రెడ్డి, టీడీపీ మండల కన్వీనర్ పముజుల ప్రదీప్, వైస్ చైర్మన్ రాపూరు చంద్రశేఖర్, ఎంపీపీ బూడిద విజయ్ కుమార్, ఎమ్మెల్యే కార్యాలయం ఇన్‌చార్జి వేమిరెడ్డి సురేంద్రరెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జి జలదంకి సుధాకర్, సర్పంచ్ కుండా కరుణాకర్, మండల కోఆప్షన్ సభ్యులు మీరా మొహిద్దిన్, ఎంపీటీసీ ఝాన్సీ, ఉప సర్పంచ్ మన్సూర్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు భాస్కర్, తెలుగు యువత అధ్యక్షుడు ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు. పలు టీడీపీ నాయకులు, గ్రామ ప్రజలు ఘనంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## 13 లక్షల కోట్ల పెట్టుబడులు

- సుమారు 16లక్షల ఉద్యోగాలు



**కందుకూరు నవంబర్ 16, ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్‌కు 13లక్షల కోట్లు పెట్టుబడులు రానున్నాయని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.తద్వారా సుమారు 16లక్షల యువతకు ఉద్యోగఅవకాశాలు రాబోతున్నాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఇందుకు కృషిచేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు, యువనేత లోకేష్‌లకు కృతజ్ఞతలు అభినందనలు తెలిపారు. గత రెండు రోజులుగా విశాఖ వేదికగా జరిగిన సిఐఐ సమ్మిట్ ద్వారా ఈ విషయం ద్వారా నిరూపితమైందన్నారు.మొత్తం 613 ఒప్పందాల ద్వారా 13.25 లక్షల కోట్లు రూపాయలు పెట్టుబడులు పెట్టేందుకు వివిధ కంపెనీలు ముందుకు వచ్చాయని తెలిపారు. వీటి ద్వారా 16 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కలుగుతాయని చెప్పారు. సిఆర్డిఏ, ఎనర్జీ , ఫుడ్ ప్రాసెసింగ్, పరిశ్రమలు, వాణిజ్యం, ఐటి, ఎలక్ట్రానిక్స్, టూరిజం, మునిసిపల్ వంటి కీలక శాఖలో ఒప్పందాలు జరిగాయన్నారు. రాష్ట్రాన్ని పెట్టుబడిల హబ్ గా మార్చేందుకు చంద్రబాబు నాయుడు చేస్తున్న కృషి అమోఘమైనదని నాగేశ్వరరావు కొనియాడారు. మరోవైపు రాష్ట్రంలో ఒక ప్రాంతానికి మాత్రమే అదేవిధంగా మూడు ప్రాంతాలకు సమానంగా పెట్టుబడులు తీసుకొచ్చేలా కృషి చేశారని అన్నారు. రాయలసీమకు రెన్యువబుల్, మ్యానుఫ్యాక్చరింగ్ రంగాల్లోనూ, కోస్తాంధ్రకు క్వాంటం, పెట్రో, ఆక్వా, పోర్ట్ ఆధారిత రంగాల్లోనూ, ఐటి ఏఐ ఫుడ్ ప్రాసెసింగ్ రంగాలలో విశాఖకు అధికంగా పెట్టుబడులు వచ్చాయన్నారు. అలాగే భవిష్యత్తులో ప్రతి నియోజకవర్గానికి ఒక ఎంఎస్ఎంఈ పార్కును ఏర్పాటు చేసి ఇంటికొక పారిశ్రామికవేత్తను తయారుచేయడమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ధ్యేయమన్నారు.

## నేడు డయల్ యువర్ ఏపీఎస్పీడీసీఎల్ సీఎండీ కార్యక్రమం



**నెల్లూరు, నవంబర్ 17, ప్రభాతవార్త -వైద్యం** విద్యుత్ వినియోగదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు డయల్ యువర్ ఏపీఎస్పీడీసీఎల్ సీఎండీ కార్యక్రమాన్ని ఈనెల 17వ తేదీ ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ చైర్మన్, మేనేజింగ్ డైరక్టర్ శివశంకర్ లోతేటి ఆదివారం ప్రకటించారు. ప్రతి సోమవారం నిర్వహించే ఈ కార్యక్రమం ద్వారా నెల్లూరు జిల్లాకు చెందిన విద్యుత్ వినియోగదారులు 897716661 నంబరుకు కాల్ చేసి తమ విద్యుత్ సమస్యలు, సూచనలు, ఇబ్బందులను నేరుగా సీఎండీకు తెలియజేయవచ్చని తెలిపారు. వినియోగదారుల సమస్యలను అత్యావసరంగా, సమయానుసారం పరిష్కరించడానికి ఏపీఎస్పీడీసీఎల్ వైపు నుంచి సమగ్ర చర్యలు తీసుకుంటామని సీఎండీ పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని విద్యుత్ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదే విధంగా, ఈ కార్యక్రమంతో పాటు వినియోగదారులు టోల్ ఫ్రీ నంబర్లు 1912, 1800 425 155 333 లేదా వాట్సప్ నెంబరు 91333 31912 ద్వారా కూడా తమ విద్యుత్ సమస్యలను అధికారులకు తెలియజేయవచ్చని తెలిపారు.

## సోమశిల నీటిమట్టం



**అనంతసాగరం, నవంబరు 16, ప్రభాతవార్త** : మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి ఆదివారం సాయంత్రానికి 7205 క్యూసెక్కుల వంతునవరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయం లో 73.363 టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్‌సికి 200, ఎన్ఎఫ్‌సికి 150, పెన్నా డెల్టాకు 0, కండలేరు వరద కాలువకు 560 క్యూసెక్కులు వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 99.948 మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

# నిరుపేద విద్యార్థులకు చదువును ఆస్తిగా ఇవ్వడమే లక్ష్యం

- రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ
- నెల్లూరు మూలాపేట బాలికోన్నత పాఠశాలలో జరుగుతున్న ఆధునీకరణ పనులు మంత్రి పరిశీలన
- వచ్చే విద్యా సంవత్సరానికి నెల్లూరు సిటీలో 15 ప్రభుత్వ పాఠశాలలు వీఆర్ హైస్కూల్ తరహాలో అభివృద్ధి
- గత ప్రభుత్వ తీరుపై తీవ్ర స్థాయిలో మండిపడ్డ మంత్రి
- తమది మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వమని స్పష్టీకరణ
- నిరుపేద కుటుంబం నుంచి వచ్చానని కష్టాలు తెలుసని, చదువులతోనే ఏదైనా సాధించవచ్చని మంత్రి నారాయణ
- అభివృద్ధికి ముందుకొస్తున్న దాతలకు అభినందనలు తెలిపిన మంత్రి



**నెల్లూరు, నవంబర్ 16, ప్రభాతవార్త- వైద్యం** నిరుపేద విద్యార్థులకు ఉచితంగా కార్పొరేట్ విద్యను ఆస్తిగా ఇవ్వడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వంలో వ్యూహాత్మక ప్రణాళికలు చేస్తున్నామని రాష్ట్ర పురపాలక అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలియజేశారు. నెల్లూరు మూలపేట బాలికోన్నత పాఠశాల ఆధునీకరణ పనులను మంత్రి నారాయణ పరిశీలించారు. నిర్మాణ పనులపై అధికారులకు పలు సూచనలు చేశారు. పనులు వేగంగా చేస్తున్న డీఎస్ఆర్ కంపెనీ సిబ్బందిని మంత్రి అభినందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ నారాయణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ పాఠశాలల్లో దాతల సహకారంతో అధునాతన వసతులు కల్పిస్తున్నట్లు తెలియజేశారు. అయితే గత ప్రభుత్వం వీఆర్ హైస్కూల్‌ని మూసేసిందని, ఆ ప్రభుత్వానికి మూసేయటం తప్ప ఇంకేమీ తెలియదని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. కానీ తాను ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ఎన్‌సీసీతో పాటు, తన పిల్లల సహకారంతో వీఆర్సీ స్కూల్‌ని అంతర్జాతీయ ప్రమాణాలతో తీర్చిదిద్ది ప్రారంభించామని తెలియజేశారు. వీఆర్ఎంసీ హైస్కూల్‌కు సీఎస్ఆర్ ఫండ్స్ కింద కోటి ఇరవై లక్షల విలువ చేసే 4 బస్సులను యూనియన్ బ్యాంకు అందజేసిందన్నారు. వీఆర్ఎంసీ స్కూల్ స్ఫూర్తితో మూలపేట స్కూల్‌ని డీఎస్ఆర్ కనస్ట్రక్షన్స్ అధినేత సుధాకం రెడ్డి దత్తత తీసుకొన్నారని తెలిపారు. 40 వేల చదరపు అడుగుల్లో అద్భుతమైన నిర్మాణం చేస్తున్నారన్నారు. రెండు ఫ్లోర్‌ల నిర్మాణం పూర్తయిందని, నర్సరీ నుంచి పదో తరగతి వరకు పేద పిల్లలకు కార్పొరేట్ విద్య అందిస్తామని స్పష్టం చేశారు. అత్యాధునిక పరికరాలతో ప్లే గ్రౌండ్ సిద్ధం చేస్తున్నారని చెప్పారు. వచ్చే విద్యా సంవత్సరానికి వీఆర్సీని మించిన వసతులతో ప్రారంభిస్తామన్నారు. సిటీలోని 15 హైస్కూల్స్‌ని దాతల సహకారంతో వీఆర్సీ తరహాలో సిద్ధం చేస్తామని తెలియజేశారు. సిటీలోని 15 వేల మంది పేద పిల్లలకి ఉచితంగా కార్పొరేట్ విద్య అందించాలన్నదే లక్ష్యం అని స్పష్టం చేశారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు బీదా మస్తాన్‌రావు, జిగ్మా కంపెనీ, టీవీఎస్ కంపెనీ, రెడ్డి ల్యాబ్స్, ఏఎంఆర్ కంపెనీలు స్కూల్స్ దత్తతకు ముందుకొచ్చారన్నారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ముందుకొస్తున్న దాతలకు మంత్రి అభినందనలు తెలిపారు. పేద కుటుంబం నుంచి వచ్చిన తనకు కష్టాలు తెలుసు కాబట్టే పేద పిల్లలకు ఉచితంగా మెరుగైన విద్యను ఆస్తిగా ఇవ్వాలని సంకల్పించామన్నారు. ఒక్క స్కూల్‌కి హామీ ఇచ్చి 15 స్కూల్స్‌ని అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. నారాయణ స్కూల్స్ కంటే మెరుగ్గా 15 హైస్కూల్స్‌ని తీర్చి దిద్దుతామన్నారు. మాది మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వమని మంత్రి నారాయణ స్పష్టం చేశారు. కమీషనర్ నందన్‌తోపాటు 39, 40వ డివిజన్ క్లస్టర్ ఇన్‌చార్జి అన్నంగి ప్రసాద్, డివిజన్ అధ్యక్షుడు మనోహర్, జనరల్ సెక్రటరీ గౌతమ్ మధుసూదన్‌రెడ్డి, 40 డివిజన్ అధ్యక్షుడు గండవరం నాని, యూనిట్ ఇన్‌చార్జి అమ్మని, టీడీపీ ముఖ్య నేతలు ,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కాపు భవన్‌కి మరో కోటి ప్రకటించిన మంత్రి నారాయణ



**నెల్లూరు, నవంబర్ 16, ప్రభాతవార్త -వైద్యం** అసంపూర్తిగా ఉన్న కాపు భవనాన్ని పూర్తి చేస్తానని మంత్రి పొంగూరు నారాయణ హామీ ఇచ్చారు. దాని అభివృద్ధికి తన పిల్లలు కోటి రూపాయలు ఇస్తారని ఆయన ప్రకటించారు. దాంతో పాటు సీఎస్ఆర్ ఫండ్స్ దావరా మరో కోటి రూపాయలు ఇప్పిస్తున్నట్లు స్పష్టం చేశారు. ఆ చెక్కును జిల్లాక లెక్టర్‌కు అందజేస్తానని వివరించారు. కాపు భవన్‌లో జరిగిన కార్తీక వనభోజనాల కార్యక్రమంలో సతీమణి రమాదేవితో కలిసి ఆయన పాల్గొన్నారు. మంత్రి దంపతులకు కాప్స్ రాక్స్ ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. కాపు భవన్‌లో ఏర్పాటు చేసిన శివలింగాన్ని దర్శించిన మంత్రి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు. 2014లోనే కాపు భవన్‌కు మూడున్నర ఎకరాల స్థల సేకరణ చేసి భవన నిర్మాణానికి నిదులు విడుదల చేశామన్నారు. అప్పట్లోనే తన కుటుంబం తరపున కాపు భవనానికి కోటి రూపాయలు విరాళంగా ఇచ్చినట్లు గుర్తు చేశారు. అయితే గత ప్రభుత్వం కాపు భవన్ బీసీ భవనాలు నిర్లక్ష్యం చేసిందని, ప్రస్తుతం కాపు భవనం చూస్తే బాదేస్తుందని నారాయణ వ్యాఖ్యానించారు. కాపు భవన్ మరమ్మత్తులకు 60 లక్షలు అవుతుందని, మౌలిక వసతులు కల్పనకు కృషి చేస్తానన్నారు. కాపు భవన్ అభివృద్ధి కమిటీని ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. రాష్ట్రంలో అత్యధిక శాతం ఉన్న బలిజ కాపు కులస్తులు ఐక్యంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు.

## కాపు నాయకుడిని అభినందించిన నారాయణ



**నెల్లూరు క్రైమ్, నవంబర్ 16, ప్రభాతవార్త** : నగరంలోని ఇరుకళల పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం సమీపంలో ఉన్న బలిజ భవన్‌లో ఆదివారం బలిజ సంఘం ఆధ్వర్యంలో కార్తీక వనభోజనం కార్యక్రమం ఏర్పాటైంది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న పురపాలక శాఖ మంత్రి ముఖ్యఅతిథిగా పాల్గొన్న పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నెల్లూరు 26వ డివిజన్‌కు చెందిన కాపు నాయకుడు గణప సురేష్‌ను మంత్రి నారాయణ ప్రత్యేకంగా అభినందించారు. కాపు భవన్ కోసం తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని మంత్రి హామీనిచ్చారు. కాపు భవన్‌కు మళ్ళీ తన వంతు కింద అన్నీ విధాలా సహాయం చేసేందుకు సిద్ధమని తెలిపిన మంత్రికి సురేష్ కృతజ్ఞతలు తెలిపారు.

## నెల్లూరు సండే మార్కెట్ సమస్యకు శాశ్వత పరిష్కారాం

- సండే మార్కెట్ ను పరిశీలించిన రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు డాక్టర్ పొంగూరు నారాయణ
- వర్షాల సమయంలో నీరు నిలిచి తీవ్ర ఇబ్బందులు పడుతున్న సండే మార్కెట్ వ్యాపారస్తులు
- సండే మార్కెట్ రోడ్డు ఎత్తు పెంచే పనులు సోమవారం నుంచి ప్రారంభం
- అభివృద్ధికి ఆక్రమణదారులు సహకరించాలి
- డ్రైన్లు పూడిపోవడమే వర్షపు నీటి నిల్వకు కారణం
- రూ.165 కోట్లతో తిరిగి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రారంభం



**నెల్లూరు, నవంబర్ 16, ప్రభాతవార్త-వైద్యం** : నెల్లూరు సండే మార్కెట్ ప్రాంతంలో రోడ్డు ఎత్తును పెంచే పనులను సోమవారం నుండి ప్రారంభిస్తున్నట్లు రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు డాక్టర్ పొంగూరు నారాయణ తెలిపారు. సండే మార్కెట్ ప్రాంతాన్ని మంత్రి ఆకస్మికంగా పరిశీలించారు. వీధి వీధి తిరిగి రోడ్ల స్థితిని, డ్రైన్ల పరిస్థితిని తనిఖీ చేసి అధికారులను అడిగి తెలుసుకున్నారు. దుకాణదారుల సమస్యలను ఆరా తీశారు. డ్రైనేజీ సమస్య శాశ్వత పరిష్కారానికి ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు డాక్టర్ పొంగూరు నారాయణ మాట్లాడుతూ వర్షాలు వస్తే నెల్లూరు సండే మార్కెట్ ప్రాంతంలో నీళ్లు నిలబడుతున్నాయన్న సమస్య ఉందన్నారు. దీంతో వ్యాపారులు, ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ఇక్కడ డ్రైన్స్ మూసుకు పోవటమే ప్రధాన కారణమని స్థానిక టీడీపీ నేతలు తన దృష్టికి తెచ్చారన్నారు. అందుకే పరిశీలించేందుకు వచ్చానని తెలిపారు. క్షేత్రస్థాయిలో పరిశీలన అనంతరం డ్రైన్లపై ఆక్రమణల వల్లే ఇబ్బందికర పరిస్థితి ఉందని గుర్తించామని చెప్పారు. ఉయ్యాల, రామిరెడ్డి, మల్లప్ప, గచ్చు కెనాల్స్ బ్రాంచ్ కాలువలను వెడల్పు చేయాలన్నారు. ఇందుకోసం కాలువలపై ఆక్రమణలు తొలగించాల్సి ఉందన్నారు. కాలవల వద్ద ఆక్రమణదారులు సహకరించాలని సూచించారు. ఆక్రమణదారుల్లో పేదలు ఉంటే ప్రత్యామ్నాయం చూపుతామని హామీ ఇచ్చారు. ఎవ్వరినీ ఇబ్బంది పెట్టమని మంత్రి భరోసా ఇచ్చారు. అలా ఆక్రమణదారులు సహకరించకుంటే రానున్న రోజుల్లో నెల్లూరు సిటీకి ముంపు ప్రమాదం తప్పదన్నారు. సమస్య శాశ్వతపరిష్కారానికి ప్రణాళిక సిద్ధం చేయమని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. సండే మార్కెట్ ప్రాంతంలో రోడ్డు ఎత్తును పెంచే పనులు సోమవారం నుంచే ప్రారంభిస్తామన్నారు. సుబ్రహ్మణ్యం స్వామి ఆలయం వద్ద ఉన్న డ్రైన్ల మరమ్మత్తులు కూడా చేస్తామని తెలిపారు. గత ప్రభుత్వం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను నిలిపేసిందని మండిపడ్డారు. రూ.165 కోట్లతో తిరిగి వాటిని ప్రారంభించామన్నారు. నెల్లూరును దోమలరహిత నగరంగా తీర్చిదిద్దుతామని మంత్రి నారాయణ స్పష్టం చేశారు. కమిషనర్ నందన్ తో పాటు మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తాళ్లపాక అనురాధ ,44 డివిజన్ ప్రెసిడెంట్ ఏడుకొండలు, 45వ డివిజన్ ప్రెసిడెంట్ సుజన్, 46వ డివిజన్ ప్రెసిడెంట్ మహేంద్ర..టిడిపి ముఖ్య నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తోటపల్లి గూడూరులో పశుగ్రాస రంగానికి నూతన ఊపు!

- రైతుల ఆదాయ వృద్ధికి ట్రూమీల్ - ఫెర్టైల్ గ్రీన్ కలసికట్టుగా ముందడుగు





**తోటపల్లి గూడూరు, నవంబరు 16 ప్రభాతవార్త** : నెల్లూరు జిల్లాలో పశుసంవర్ధక రంగంలో రైతులకు కొత్త అవకాశాల ద్వారాలు తెరుచుకుంటున్నాయి. రైతుల ఆదాయాన్ని పెంచే దిశగా 'ట్రూమీల్' ఒప్పంద వ్యవసాయం మరియు ఫెర్టైల్ గ్రీన్ ప్రైవేట్ లిమిటెడ్ పశుగ్రాస తయారీ సంస్థలు కలిసి ప్రాంతానికి విశేషమైన ఉపయోగకర సేవలను అందిస్తున్నాయి. పశువు, పాలు, పంట ఈ మూడు రంగాలకు ఒకే దారిలో లాభాలను చేర్చుతున్న ఈ రెండు సంస్థలు రైతుల విశ్వాసాన్ని గెలుచుకుంటున్నాయి.

**ఒప్పంద వ్యవసాయంతో రైతుల కష్టానికి న్యాయం**

ట్రూమీల్ వారు గత పది సంవత్సరాలుగా ఒప్పంద ప్రాతిపదికన సైలేజి మొక్కజొన్న సాగును ప్రోత్సహిస్తూ రైతుల ఆర్థికాభివృద్ధికి తోడ్పడుతున్నారు. విత్తనం అందించడం నుంచి పంట కోతవరకు రైతుల వెంట నిలుస్తూ, కోత సమయాన సంస్థ సొంత యంత్రాలతో పంటను కోయించి, తమ వాహనాల్లో రవాణా చేసుకుంటుంది. టన్నుకు రూ.2250/- గిట్టుబాటు ధర ప్రకటించడం రైతులకు భారీ ఊరటనిస్తోంది. కేవలం 80 రోజుల్లో పంట కోత పూర్తవడం, తక్కువ ప్రమాదం-నిర్ధిష్ట లాభం రైతులకు ప్రత్యేక ఆకర్షణగా మారింది.

**పాటుపడి పెంచిన పంట.. తిరిగి రైతులకే మేలు**

రైతుల నుంచి సేకరించిన సైలేజి మొక్కజొన్నను శాస్త్రీయ విధానంలో నాణ్యమైన పశుగ్రాసంగా (టి.యమ్.ఆర్) తయారు చేసి, మళ్లీ రైతులకే సరసమైన ధరకు అందించడం ఈ మొత్తం వ్యవస్థకు మరింత విలువను జతచేస్తోంది.

**ఫెర్టైల్ గ్రీన్ పశుగ్రాస రంగంలో నాణ్యతకు నిదర్శనం**

2011లో స్థాపించబడిన ఫెర్టైల్ గ్రీన్ ప్రైవేట్ లిమిటెడ్ తోటపల్లి గూడూరులో పశుగ్రాస తయారీలో నమ్మకమైన సంస్థగా ఎదిగింది. కొత్త కోడూరు బీచ్ రోడ్ వద్ద ఉన్న ఈ ఆధునిక కేంద్రం ప్రాంతంలోని పాడి రైతులు, గొర్రెల-మేకల పెంపకందారులకు ప్రతిరోజూ నాణ్యమైన ఆహారాన్ని సరఫరా చేస్తోంది.పశువుల ఆరోగ్యం, పాల ఉత్పత్తి పెంపు, రైతుల ఆదాయాభివృద్ధి అనే మూడు లక్ష్యాలను దృష్టిలో పెట్టుకొని కంపెనీ అత్యుత్తమ విధానాలను అనుసరిస్తోంది.

**రైతుల భవిష్యత్తు బలోపేతం చేసే మార్గం ఇది**

సురక్షిత పంట, నిర్ణీత ధర, నమ్మకమైన కొనుగోలు, శాస్త్రీయ పశుగ్రాసం ఇవన్నీ ఒకచోటే లభించడంతో తోటపల్లి గూడూరు పరిసరాల్లో రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల ని వ్యవసాయ నిపుణులు సూచిస్తున్నారు. సైలేజి మొక్కజొన్న సాగు ద్వారా పంట లాభం టి.యమ్.ఆర్ ద్వారా పశువుల ఆరోగ్యం-పాలు పెరగడం..రెండు రూపాల్లో లాభాలు రైతులకు చేరుతున్నాయి.



**రైతుల సంక్షేమమే ధ్యేయం ట్రూమీల్, ఫెర్టైల్ గ్రీన్**

రైతులను బలోపేతం చేసేందుకు, పశుసంవర్ధక రంగాన్ని గ్రామాల్లో మరింత అభివృద్ధి చేసేందుకు ఈ సంస్థలు చేస్తున్న సేవలు ప్రశంసనీయమని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. 9490247908, 9550394234,వివరాలు కోసం రైతు సోదరులు ఈ అవకాశాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకొని ఎక్కువ లాభాలు పొందాలని యాజమాన్యం సూచిస్తున్నారు.

## సాంకేతికతతో ప్రమాదాల నివారణ





**కోవూరు, నవంబం16 ప్రభాతవార్త :** జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల సూచనల మేరకు కోవూరు సర్కిల్ పరిధిలోని జాతీయ రహదారిలో పలు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను ఆదివారం రూరల్ డీఎస్పీ ఘట్టమనేని శ్రీనివాసరావు నిశిత పరిశీలన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు క్రాసింగ్, టర్నింగ్ పాయింట్ల వద్ద రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఏ విధంగా అరికట్టాలో అనే దానిపై డ్రోన్ కెమెరాల ద్వారా పరిశీలన చేపయడం జరిగిందన్నారు. దీని ద్వారా ఎక్కువ ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించడం జరిగిందన్నారు.ఎక్కువ రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి ఆ ప్రాంతాలను మరలా ప్రమాదాలు జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకునేందుకు ఈ సాంకేతికతను ఉపయోగించడం జరిగిందన్నారు. జాతీయ రహదారిలో ప్రయాణించే ద్విచక్ర వాహనచోదకులు అతివేగం తగ్గించి తప్పనిసరిగా హెల్మెట్ వేసుకునే ప్రయాణించాలన్నారు. మొత్తం ఈ నివేదికను జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకెళ్లి ఎస్పీ ఆదేశాలతో ప్రమాదాలు జరగకుండా తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ పరిశీలనలో ఆయన వెంట ట్రైనీ ఎస్సై గోవర్ధనగిరి ఉన్నారు.

## సీతారామపురంలో వైద్యం అందక వ్యక్తి మృతి



**సీతారామపురం నవంబర్ 16 ప్రభాతవార్త :** సీతారామపురంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సమయానికి వైద్యం అందక ఆదివారం ఒ వ్యక్తి ప్రాణాలు కోల్పోయిన ఘటన చోటు చేసుకుంది. మృతుని కుటుంబసభ్యులు తెలిపిన వివరాల మేరకు సీతారామపురం బెస్తకాలనీకి చెందిన మారుబోయిన వెంకట రమణయ్యకు గుండెనొప్పి రావడంతో పిహెచ్ఎస్‌కి తరలించారు. ఆ సమయంలో పిహెచ్‌సిలో ఎఫ్ఎన్ఓ తప్ప ఇతర వైద్యసిబ్బందిగాని డాక్టర్లు గాని లేకపోవడంతో సమయానికి వైద్యం అందకపోవడంతో ప్రవేటి వెహికల్ ద్వారా ఉదయగిరి ఆరోగ్య కేంద్రానికి తరలిస్తుండగా మార్గ మధ్యంలో మృతి చెందాడని కుటుంబసభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సుమారు అర్ధగంట పాటు వైద్యం కోసం వేచి వున్నా వైద్యులు అంటుబాటులోకి రావడంతో తీవ్ర అసహనంతో ఉదయగిరి ప్రభుత్వ ఆరోగ్యకేంద్రానికి తరలించామన్నారు.పిహెఛ్‌సిలో సమయానికి వైద్యం అందివుంటే ఆ వ్యక్తి బ్రతికేవాడని బాధితులు విలపిస్తున్నారు.పట్టపగలే సిబ్బంది. వైద్యులు ఉంకడపోతే మరి రాత్రి వేళలో అత్యవసర పరిస్థితిలో వచ్చిన రోగుల పరిస్థితి ఏమిటని మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు.రాత్రి పూట ఎవ్వరైనా అత్యవసర పరిస్థితి వస్తే ఆసమయంలో వాచ్‌మెన్ ప్రజలకు వైద్యం చేసి పంపిస్తున్నారని గతంలో ఆరోపణలు వచ్చినా వైద్యసిబ్బందిలో ఏటువంటి మార్పు కనిపించడం లేదు.తమ కుటుంబ పెద్ద మృతికి కారణ మైన పిహెచ్‌సి వైద్యులు సిబ్బందిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కుటుంబసభ్యులు కోరు తు న్నారు.

## ఘనంగా సహకార వారోత్సవాలు



**ఇందుకూరుపేట, నవంబర్ 16, ప్రభాతవార్త :** ఇందుకూరుపేట కోఆపరేటీవ్ అగ్రికల్చర్ క్రెడిట్ సొసైటీ నందు సహకార వారోత్సవాలు గౌరవ చైర్మన్ గండవరపు అమర్నాథ్‌రెడ్డి అధ్యక్షతన ఘ నంగా సహకార వారోత్సవాలలో మూడవ దిన మున నిర్వహించారు. ముఖ్య అతిధిగా జిల్లా సహకార అధికారి గుర్రప్ప, డీసీఎఓ తిరు పాల్‌రెడ్డి, ఏఆర్ రవికుమార్ సహకార విద్యార్థి, త్రిసభ్య కమిటీ సభ్యులు శ్రీకృష్ణ చైతన్య, ప్రేమలత, మండల, జిల్లా నాయకులు పవన్ కుమార్, వీరేంద్ర నాయుడు, జనార్ధన్‌రెడ్డి, హనుమంతరావు, శ్రీలక్ష్మీ నారాయణ, సంఘ సీఈవో ఆత్మకూరు మహేష్‌కుమార్ పాల్గొని నివేదికను అలంకరించారు. సహకార పతాక ఆవిష్కరణ గావించి గౌరవ సభ్యులు, సిబ్బంది చేత సహకార ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పలువురు నేతలు, నాయకులు సహకార సంస్థల ద్వారా గ్రామీణాభివృద్ధి బలోపేతం చేయడం గురించి, ప్రసంగించి రైతులను సభ్యులను చైతన్యపరిచారు. కార్యక్రమంలో పాల్గొన్న వారికి చేతి సంచులను ఇఫ్కో లక్ష్మీ నారాయణ ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ సిబ్బంది, రైతులు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## పినాకిని సత్యాగ్రహ గాంధీ ఆశ్రమంలో సర్వమత ప్రార్ధన




**ఇందుకూరుపేట, నవంబర్ 16, ప్రభాతవార్త :** మన పినాకిని సత్యాగ్రహ గాంధీ ఆశ్రమంలో సర్వమత ప్రార్ధనలు ఆదివారం జరిగాయి. ఈ కార్యక్రమంలో ముందుగా కమిటీ సభ్యులు గణేశం దయాకర్‌రెడ్డి, గంపల మంజుల మహాత్మా గాంధీ విగ్రహానికి ఖాదీ వస్త్రము నూలుమాల సమర్పించారు. అనంతరం ఆశ్రమ స్థల దాత పోనక కనకమ్మ విగ్రహానికి పట్టు వస్త్రము, నూలుమాల సమర్పించారు. అనంతరం ఎన్ఎస్ఎస్ విద్యార్థులకు మహాత్మాగాంధీ యొక్క ఆశయాల గురించి వివరించారు. అదే విధంగా ఆశ్రమ స్థలదాత పోనక కనకమ్మ స్వతంత్ర ఉద్యమంలో ఆమె చేసిన పోరాటాల గురించి తెలియజేశారు. అనంతరం గాంధీ ఆశ్రమ కమిటీ సభ్యులు బి.సుధారాణి, గణేశం దయాకర్‌రెడ్డి, గంజల మంజుల కృష్ణ చైతన్య, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు గాంధీ ఆశ్రమంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు గణేశం సుమంత్‌రెడ్డి తినుబండారాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ మేనేజర్ మనోజ్, కృష్ణ చైతన్య, ఉద్యోగి రామయ్య, కృష్ణ చైతన్య, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, స్కూల్ విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సోమిరెడ్డి సహకారంతో కృష్ణపట్నం అభివృద్ధి పనులు



**ముత్తుకూరు, నవంబర్ 16, ప్రభాతవార్త :** సర్వేపల్లి శాసన సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సహకారంతో కృష్ణా పట్నం పంచాయితీలో అభివృద్ధి పనులు చేస్తున్నా మని కృష్ణపట్నం టిడిపి నాయ కులు, తెలుగు యువత అధ్యక్షులు రాగాల శివకృష్ణ పేర్కొన్నారు. ఆదివారం పంచా యితీలో అభివృద్ధి పనులను సరవేగంగా జరుగుతు న్నాయని అన్నారు. త్రాగునీరు, పారిశుద్ధ్యం, వీధి లైట్లు ను అధికారులను సమన్వయం చేసుకుని పనులు చేసుకుం టున్నారని ఆయన తెలి పారు. గ్రామంలో చిన్న చిన్న సమస్యలు ఉంటే వెంటనే ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్ళి పరి ష్కారం చేస్తామని హామీ ఇచ్చారు.

## చికత్స పొందుతూ మహిళ మృతి

**నెల్లూరు క్రైమ్, నవంబర్ 16, ప్రభాతవార్త:** ఆర్థిక ఇబ్బందులు తాళలేక ఆత్మహత్యయత్నానికి పాల్పడి అసుపత్రిలో చికత్స పొందుతూ మహిళ మృతి చెందిన సంఘటన నెల్లూరులో ఆదివారం చోటుచేసుకుంది. పోలీసుల సమాచారం మేరకు శ్రీకాకుళం జిల్లా సోంపేట మండలంకు చెందిన ధనలక్ష్మి (31) తిరుపతి జిల్లా శ్రీసిటీలో పనిచేస్తూ అక్కడే పనిచేస్తున్న శ్రీకాకుళం జిల్లాకు చెందిన ప్రేమ్ కుమార్‌ని ప్రేమవివాహం చేసుకున్నారు. వారు సుమారు రెండు వారాల కిందట స్థానిక దర్గామిట్టలోని ఓ హోటల్లో పనిచేసేందుకు నెల్లూరు వచ్చారు. హోటల్ వెనుక ఓ అపార్ట్మెంట్ లో ఫ్లాట్‌ని అద్దెకు తీసుకున్నారు. అప్పులు బాధలు తాళలేక ధనలక్ష్మి ఈ నెల 10వ తేదీన కొండాయపాలెం వద్ద తలకు రాసే నూనెను తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. భర్త ఆమెను చికిత్స నిమిత్తం జీజీ హెచ్‌లో చేర్పించి ఆమె తల్లికి సమాచారం అందించారు. ఆస్పత్రిలో చిక్షత్స పొందుతూ ధనలక్ష్మి శనివారం రాత్రి మృతి చెందింది. ఈ మేరకు మృతురాలి తల్లి జోగమ్మ ఆదివారం వేదాయపాలెం పోలీసులకు పిర్యాదు చేశారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## గ్రంథాలయాన్ని సద్వినియోగ పరుచుకోండి




**వింజమూరు, నవంబర్ 16, ప్రభాతవార్త :** జ్ఞాన బాండాగారంగా పేరుపొందిన గ్రంథాలయాన్ని విద్యార్థులు సద్వినియోగపరుచుకోవాలని ఉపాధ్యాయుడు తలుసి రామ్‌రెడ్డి తెలిపారు. 58వ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా మూడో రోజు ఆదివారం గ్రంథాలయ వ్యవస్థాపకుల చిత్రప`టాలకు నివాళులర్పించారు. గ్రంథాలయ అధికారి జ్యోతి కొండయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ప్రభుత్వ ఉపాధ్యాయులు తలుసి రామ్‌రెడ్డి హాజరయ్యారు. ముందుగా అయ్యంకి వెంకట్రామయ్య, పాతూరు నాగభూషణం ఎస్సార్ రంగనాథన్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ గ్రంథాలయాలలో అమోఘమైన జ్ఞాన నిక్షిప్తమై ఉందని దానిని వెలికి తీసుకొని మనం ఉపయోగించుకోవాలన్నారు. మేధావులందరూ గ్రంథాలయాల ద్వారా ఎంతో గొప్ప జ్ఞానాన్ని సంపాదించుకున్నారన్నారు. మహాత్మాగాంధీ సర్దార్ వల్లభాయ్ పటేల్ సుభాష్ చంద్రబోస్ లాంటి మహనీయులు ఎందరో గ్రంథాలయాల ద్వారానే మేధావులయ్యారన్నారు. మనం కూడా ఈ గ్రంథాల యాలను ఉపయోగించుకొని తద్వారా గొప్ప జ్ఞానాన్ని పొందాలన్నారు. విద్యార్థి దశ నుంచే మంచి పుస్తకా లను చదవడం అలవాటు చేసుకోవాలని తద్వారా మనకు ఎంతో జ్ఞానం వస్తుందని తెలిపారు. మంచి పుస్తకాలు చదవడం వలన క్రమశిక్షణ జీవితం గడపగలమని మహనీయుల యొక్క చరిత్రను చదివితే వారి బాటలో నడిచే అవకాశం ఉంటుందన్నారు. వారి ఆశయాలను ఆదర్శాలను మనం పాటించి గొప్ప వ్యక్తులుగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉన్నారు.

## అయ్యప్పస్వామి శరణు ఘోషతో దద్దరిల్లిన నారాయణ పాఠశాల

**- వనిపెంట ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో పడిపూజ**



**వింజమూరు, నవంబర్ 16, ప్రభాతవార్త :** టీడీపీసీనియర్ నాయకులు, వనిపెంట సుబ్బారెడ్డి, హైమావతి దంపతులు, వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో వింజమూరులోని శ్రీ నారాయణ పాఠశాల ప్రాంగణంలో శనివారం అయ్యప్ప అంబలి పడిపూజ కార్యక్రమం నిర్వహించారు. నారాయణ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ ప్రాంగణం, పుర వీధులు విద్యుత్ కాంతులతో విరాజిల్లాయి. మామిడి తోరణాలు, అరటి బోదెలు, సుగంధ భరిత పుష్పాలతో శ్రీవిఘ్నేశ్వరుడు, శ్రీ అయ్యప్ప స్వామి, శ్రీసుబ్రహ్మణ్యం స్వామి మందిరాలను, 18 మెట్లను ధ్వజస్తంభాన్ని అత్యంత సుందరంగా ఏర్పాటు చేశారు. వనిపెంట సుబ్బారెడ్డి నివాసం నుండి శ్రీ అయ్యప్ప స్వామి శ్రీ వినాయకుడు శ్రీ సుబ్రమ్మణ్యం స్వామి పంచలోహ విగ్రహాలను మేళ తాళాలు మంగళ వాయిద్యాలు బాణసంచాల నడుమున ఊరేగింపుగా తీసుకువెళ్లి మందిరాలలో కొలువు తీర్చారు. అనంతరం పురోహితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన భజన భక్తులను మంత్ర ముగ్దులను చేశాయి. భక్తి పరవశంతో అయ్యప్ప స్వాములు భజన చేశారు. శ్రీ నారాయణ పాఠశాల ప్రాంగణం అయ్యప్ప స్వామి శరణు ఘోషతో దద్దరిల్లింది. అనంతరం 18 మెట్లపై కర్పూరాన్ని వెలిగించి కర్పూరం వెలుగులో అయ్యప్ప స్వామి వారిని దర్శించుకున్నారు. హరిహరవాసం పాటతో భజన కార్యక్రమం ముగిసింది. భక్తులకు వనిపెంట సుబ్బారెడ్డి హైమావతి దంపతుల ఆధ్వర్యంలో స్వామివారికి బిక్షను ఏర్పాటు చేశారు. అంబలి పడిపూజ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, గోవింద మాలధారణ భక్తులు, శివ మాలధారణ భక్తులు, భక్త బృందం పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి అయ్యప్ప స్వామి కృపకు పాత్రులు అయ్యారు.

## మురుగు కాలువల పూడికతీత



**వింజమూరు, నవంబర్ 16, ప్రభాతవార్త :** వింజమూరు పంచాయతీ పరిధిలోని అశోక్ నగర్ నందు మురుగు కాలువల పూడిక తీత పనులను సర్పంచ్ ఎం.సుజనా పరిశీలించారు. ప్రస్తుత సీజన్లో వచ్చే వ్యాధుల నుండి ప్రజలను కాపాడేందుకు డ్రైనేజీలోని మురుగును తొలగించి నీరు సాఫీగా వెళ్లేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. పంచాయతీ పరిధిలోని ప్రతి హేబిటేషన్లో పారిశుధ్యం పరిశుభ్రత చేపట్టి ప్రజలకు అవగాహన కల్పిస్తామన్నారు.

## విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



**కొడవలూరు, నవంబర్ 16 ప్రభాతవార్త:** 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా గ్రంథాలయ ఉద్యమకారులైన అయ్యంకి వెంకట రమణయ్య, గాడిచర్ల హరి సర్వోత్తమరావు,పాతూరి నాగభూషణం, ఎస్సార్ రంగనాథ్ న్‌లు గ్రంథాలయాల ఏర్పాటుకు విశేష సేవలు అందించారని లైబ్రేరియన్ కె. రాజేశ్వరి పేర్కొ న్నారు. మండల కేంద్రంలో ఉన్న గ్రంథాలయం ఆధ్వర్యంలో గిరిజన గురుకుల పాఠశాలలో ఉద్యమకారులను స్మరించుకుంటూ, విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా లైబ్రేరియన్ మాట్లాడుతూ గ్రంథాలయాలు అన్ని ప్రాంతాలలో పాఠకులకు అందుబాటులో ఉన్నాయి వాటిని అందరూ అవలంబిస్తున్నారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొ న్నారు.

## గ్రంథాలయ పితామహుడు ఘన నివాళులు



**విడవలూరు,నవంబర్ 16 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో ఉన్న గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు లైబ్రరియన్ నిరూప ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రంథాలయ ఉద్యమాలలో పాల్గొన్నటువంటి ప్రముఖులను విద్యార్థులచే స్మరించడం జరిగింది. విద్యార్థినీ విద్యార్థులకు పుస్తకాల ప్రాముఖ్యతను తెలియజేశారు. అనంతరం ఎస్సార్ రంగనాథన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆలహరి జన్మదిన వేడుకలు



**అల్లూరు,నవంబర్ 16,ప్రభాతవార్త:** అల్లూరు మండల జనసేన పార్టీ శ్రేణులు ఆదివారం కావలి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ అలహరి సుధాకర్ జన్మదినం సందర్భంగా మండల జనసేన పార్టీ అధ్యక్షుడు కార్తిక్ శర్మ ఆధ్వర్యంలో శ్రీ పోలేరమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు అనంతరం అల్లూరు ప్రభుత్వ ఆసుపత్రి లో రోగులకు బ్రెడ్. పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు బండి శ్రీనివాసులు రెడ్డి. జనసేన పార్టీ నాయకులు కత్తుల విజయ్ కుమార్. పేట రాఘవయ్య. బెజవాడ రవి. చేవూరు సుబ్రమణ్యం. కత్తి అనిల్. సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

## కండలేరులో 58.140 టీయంసీల నీటిమట్టం



**కండలేరుడ్యాం(రాపూరు), నవంబరు 16 ప్రభాతవార్త :** మండలంలోని కండలేరు జలాశయంలో ఆదివారం ఉదయం నాటికి 58.140 టీయంసీల నీటి మట్టం నమోదు అయినట్లు కండలేరు అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డి.అనీల్ కుమార్ తెలిపారు. సోమశిల కండలేరు వరద కాలువ ద్వారా జలాశయంలోకి 550 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వుండగా ,జలాశయం హెడ్ రెగ్యులేటర్ ద్వారా 760 క్యూసెక్కులు, హైలెవల్ కెనాల్ నుండి 50 క్యూసెక్కులు,లోలెవల్ స్లూయిస్ ద్వారా 40 క్యూసెక్కులు,ల చొప్పున మొత్తం 850 క్యూసెక్కులు అవుట్ ఫ్లోగా వెలుతున్నట్లు ఆయన తెలిపారు.

## కందుకూరులో ఖాళీప్లాట్లులో పిచ్చిచెట్లు

**-ఇబ్బందుల్లో పరసర గృహాలు పట్టించుకోని మునిసిపల్ అధికారులు**



**కందుకూరు నవంబర్ 16, ప్రభాతవార్త :** కందుకూరు పట్టణంలోని పలు నివాసప్రాంతాలలో ఇళ్ల మద్య ఖాళీప్లాట్లు పిచ్చిచెట్లుతో నిండిపోయాయి.యజమానులు ఈ ప్లాట్లలో ఎటువంటి నిర్మాణాలు చేయకుండా నిర్లక్ష్యంగా వదిలేశారు.పలు కాలనీల్లో ఇళ్ల మద్య ప్లాట్లును కొని రిజర్వ్ చేసుకున్నారు.అధిక ధరకోసం ఎదురు చూస్తున్నారు.ఒకప్పుడు నామమాత్రంగా ఉన్నప్లాట్ల ధరలు గత పదేళ్లలో ఇబ్బడిముబ్బడిగా పెరిగాయి.సాయినగర్ ఏరియాలో గది సుమారు రూ. 2లక్షలకి పైగానూ, విజయనగర్ కాలనీలో రూ1లక్షకి పైగానూ ఏరియాని బట్టి ధర పలుకుతుంది.ఇంకా రేటు పెరుగుతుందని కొందరు యజమానులు ప్లాట్లును ఖాళీగా ఉంచారు. దీంతో ఆ ప్లాట్లులో చిల్లచెట్లు,పిచ్చిచెట్లు,గడ్డిమొక్కలు విపరీతంగా పెరిగాయి.చిల్లచెట్ల కొమ్మలు పక్కనే నివాస భవనాలుపైకి వస్తున్నాయి.రోడ్డు పక్కన గల ప్లాట్లలోని చెట్లు రోడ్డుపైకి వచ్చాయి.పైగా ఈ ప్లాట్లు మరుగుగా ఉండడంతో విషపురుగులకు నిలయంగా మారాయి.దోమలు విజృంబిస్తున్నాయి.సాయినగర్,జనార్ధనకాలనీ,విజయనగర్ కాలనీ,పుట్ట తదితర ప్రాంతాలలో సాయంకాలం 6గం॥లదాటితే దోమలు దాడి ఎక్కువవుతుంది. దీంతో కాలనీవాసులు లబోదిబో అంటున్నారు.ఇబ్బందులు పడుతున్నకొందరు పక్కగృహాల యజమానులు తమ స్వంత ఖర్చులు వెచ్చించి పొక్లెయినర్‌తో చిల్లచెట్లును తొలగించుకుంటున్నారు. అయినా మునిసిపల్ అధికారులు పట్టించుకోవడంలేదని వాపోతున్నారు.తగిన చర్యలు చేపట్టాల్సిన మునిసిపల్ అధికారులు చూచీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. వాస్తవానికి ఖాళీ ప్లాట్లుకు మునిసిపల్ అధికారులు పన్నువేస్తారు.అయినా ఖాళీ ప్లాట్లను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత సంబంది యజమానులపై ఉంది. నిర్లక్ష్యం చేస్తే సదరు యజమానులుపై మునిసిపల్ అధికారులు చట్టపర చర్యలు తీసుకోవాల్సి ఉంది. అయితే అలాంటి దాఖలాలు లేవు. దీంతో కాలనీ వాసులు ఇబ్బంది పడుతున్నారు.పరిసరప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రభుత్వం అధికారులుకు ఆదేశాలిచ్చింది.ఈ మేరకు స్వచ్చాంద్ర -స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని నిర్విఘ్నంగా అమలు చేయాలని సూచించింది. సైడు కాలువల్లో మురుగనీరు లేకుండా చేయాలని,దోమలు నివారణకు పాగింగ్, క్లోరినేషన్ తదితర పారిశుధ్యచర్యలు చేపట్టాలని సూచించింది.అయితే సదరు కాలనీల్లో ఆదిశగా ఆలోచించే నాధుడే లేరని కాలనీ వాసులు చెప్పన్నారు. **జనార్ధనకాలనీలో లోపించిన పారిశుధ్యం** పట్టణంలోని జనార్ధనకాలనీ కరంటు ఆఫీస్‌లైన్ 6వ క్రాస్‌రోడ్డులో దోమలు దెబ్బకు అల్లాడుతున్నామని ఖాదర్‌బీతోపాటు పలువురు మహిళలు ఆదివారం ఆవేదన వ్యక్తం చేశారు.ఖాళీప్లాట్లలో విషపురుగులకు నిలయంగా మారాయని పొద్దుకూకితే విషపురుగులు ఇళ్లలోకి వస్తున్నాయని తెలిపారు.మురుగుకాలువల పూడికతీతను పారిశుధ్యసిబ్బంది పట్టించుకోవడం లేదని ఆరోపించారు. చెత్తబండి సిబ్బంది మాత్రము రెండ్రోజులకొకసారి వస్తారని తెలిపారు.

## వైసీపీని అధికారంలో తెస్తాం : కామేశ్వరి



**వలేటివారిపాలెం నవంబరు 15,ప్రభాతవార్త :** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని తిరిగి 2029లో అధికారంలో తీసుకవస్తామని మండల వైసీపీ అధ్యక్షురాలు వంకదారి కామేశ్వరిసుబ్బారావు అన్నారు. ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డిని, కందుకూరు ఎమ్మెల్యేగా బుర్రా మధుసూదన్ యాదవ్ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని ఆమె అన్నారు.ఇటీవల జరిగిన వైసీపీ సంస్థాగత ఎన్నికల్లో ఆమెను వైసీపీ అధిష్ఠానం మండల మహిళా అధ్యక్షురాలుగా నియమించింది.పదవీ బాధ్యతల అనంతరం తొలిసారిగా ఆదివారం ఆమె వార్త ప్రతినిదితో మాట్లాడారు. ఈ సందర్భంగా కామేశ్వరి మాట్లాడుతూ బీసీ మహిళనైన తనను ఈ పదవికి ఎంపికచేయడం గర్వకారణమన్నారు.ఇందుకు కృషిచేసిన కందుకూరు వైసీపీ ఇన్‌చార్జీ మరియు కనిగిరి మాజీ ఎమ్మెల్యే బుర్రా మధుసూద న్‌యాదవ్‌కు ,మండల పార్టీ అధ్యక్షుడు అనుమోలు లక్ష్మినరసింహం,బీసీ నాయకులు ఇరపని అంజయ్యతోపాటు ప్రతిఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలన్నారు. వైసీపీలో కష్టపడిన కార్యకర్తలకు న్యాయం జరుగుతుందనడానికి తానే నిదర్శనమన్నారు.రానున్న ఎన్నికల్లో కందుకూరు ఎమ్మె ల్యేగా బుర్రా మధుసూదన్ యాదవ్, ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డిని గెలుపే లక్ష్యంగా పనిచే యనున్న ట్లు తెలిపారు. మండలంలో సుమారు 17వేల మందిదాకా మహిళా ఓటర్లున్నట్లు తెలిపారు. జగనన్నకుల మతరాజకీ యవర్గాలకు అతీతంగా చేపట్టిన అభివృద్ధి, సంక్షేమపధకాలతో ప్రజలవద్దకు తమనేతలతో ధైర్యంగా వెళ్లనున్నట్లు తెలిపారు.మండలంలో అత్యధిక శాతం ఓట్లు సంపాయిస్తామన్నారు.

## కార్పోరేటుకు ధీటుగా కందుకూరు బాలికల ఉన్నతపాఠశాల




**కందుకూరు నవంబర్ 16, ప్రభాతవార్త :** కందుకూరు జిల్లాపరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యాబోధనలో ప్రత్యేకతను సంతరించుకొంది.కార్పోరేటుకు ధీటుగా ఈ పాఠశాలను నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ పథకాలును సద్వినియోగం చేసుకుంటున్నారు. కందుకూరు నియోజకవర్గంలో ప్రభుత్వరంగ పాఠశాలలో పెద్దపాఠశాలగా గుర్తింపు పొందింది. సుశిక్షితులైన,అనుభవిజ్ఞులైన ఉపాధ్యాయులుచే ఆంగ్లం మాద్యంలో విద్యాభోధన జరుగుతుంది.విద్యాభ్యాసంలో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు.వ్యక్తిగత శ్రద్ధతో విద్యాభోధన చేస్తున్నారు.విద్యార్థుల్లో క్రమశిక్షణను అలవరస్తున్నారు. చిత్తశుద్ధి,అంకితభావంతో పనిచేస్తుండడం గమనార్హం. విద్యాబోధనతోపాటు క్రీడలు,కంప్యూటర్ విద్య ,ఒకేషనల్ ఎడ్యుకేషన్‌లో బ్యూటీవెల్‌నెస్ సెంటర్,క్రాఫ్ట్,ఆర్టిజెన్,డ్రాయింగ్, టైలరింగ్,స్పోర్ట్స్ తదితర వృత్తివి ద్యాకోర్సుల్లో తర్ఫీదుని స్తున్నారు. క్రమశిక్షణ,ప్రత్యేకశ్రద్ద,పర్యవేక్షణ,స్టడీ అవర్స్ ,రెమిడియల్ టీచింగ్‌తో విద్యార్ధులను ఆకట్టుకుంటున్నారు.ఒక కంప్యూటర్‌లాబ్,2 సైన్సు లాబ్‌లు,మరో లైబ్రరీ విద్యాభ్యాసానికి దోహదం చేస్తున్నాయి.ప్రతి తరగతి గదిలో ఐఎఫ్‌బి పానల్, అటెల్ లాబ్ ఎర్పాటుచేశారు.ఉర్దూ,సంస్కృతం సబ్జక్టులను సైతం బోధిస్తున్నారు.వీటి ద్వారా బోధన చేస్తుండడంతో గత పబ్లిక్ పరీక్షల్లో సుమారు 30మందికి పైగా విద్యార్ధులు 500లకి పైగా మార్కులు సాధించారు.మ్యాథ్స్ సైన్స్,ఇంగ్లీషు సబ్జక్టులలో ఈపాఠశాల విద్యార్దినిలు 99,98,97 మార్కులను సాధించారు.ఈ పాఠశాలను 1918లో స్థాపించారు. ప్రస్తుతం 647మంది బాలికలు ఉన్నారు.6 నుంచి 10వ తరగతి వరకు విద్యాబోధన చేస్తున్నారు. పాఠశాల లోని 5తరగతులును 15 సెక్షన్‌లుగా విభజించారు.హెడ్మాష్టర్ ద్వారకారాణి పర్యవేక్షణలో 28మంది ఉపా ధ్యాయులు మరో 4గురు ఇన్‌స్ట్రక్టర్లు ఉన్నారు.అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులైన మహల్యారావు, శైలజ, శ్రీనివాసరెడ్డి, పద్మజ,గీత, పాలవర్ధని,ప్రసన్నాంబ తదితరులు ఈ పాఠశాలలో పనిచేస్తున్నారు.తద్వారా మంచి పలితాలు సాదిస్తున్నట్లు సమాచారం. సన్నబియ్యంతోటి మధ్యాహ్నబోజనం,సాయంకాలం స్నాక్స్‌తో మంచి పౌష్టికాహారంగా రాగి జావ,రోజుమార్చి డైలీ ఎగ్, చిక్కీస్ అందిస్తున్నారు.తల్లికి వందనం కింద విద్యార్దినిలకు 2జతలు యూనిఫాంలు, షూలు, సాక్స్,పాఠ్యపుస్తకాలు,నోట్‌పుస్తకాలు అందిస్తున్నారు .ఉత్తమ విద్యను అందించడంలో కార్పోరేటు పాఠశాలలకు ధీటుగా నిర్వహిస్తుండడంతో విద్యార్దినిలు సంఖ్య గణనీయంగా పెరుగుతుంది. ఈ పాఠశాలలో చదివిన ఎంతో మంది ఉన్నతస్థాయిలో ఉన్నారు. గత మూడేళ్లుగా ఉత్తమ పలితాలు సాధిస్తున్నారు.ఈ పాఠశాల 10వతరగతి పరీక్షా పలితాల్లో నియోజకవర్గంలో గత ఏడాది ప్రదమ శ్రేణి, అంతకముందు ఏడాది ద్వితీయ శ్రేణి మార్కులు పొందారు.కార్పోరేటుకు ధీటుగా..హెచ్ఎం ద్వారకారాణి కందుకూరు జిల్లాపరిషత్ బాలికల హైస్కూలులో విద్యాభోధనకు అవస రమైన సకల సౌకర్యాలు ఉన్నాయని హెచ్ఎం ద్వారకా రాణి తెలిపారు.కార్పోరేటుకు ధీటుగా నిర్వహిస్తున్నా మని ఆమె అన్నారు. సుశిక్షితులు,అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులుతో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో, ఆంగ్లమాద్యంలో విద్యాబోధన చేస్తున్నామన్నారు.పిల్లల ఉజ్వల భవిష్యత్‌కు పునాది వేస్తున్నా మని హెచ్ఎం చెప్పారు. ప్రజలకు సూచించారు.సద్వినియోగం చేసుకోవాలసిందిగా ఆమె కోరారు.

## అయ్యప్ప స్వామి ఆలయంలో 32వ రోజు భిక్ష కార్యక్రమం



**రాపూరు,నవంబరు15ప్రభాతవార్త :** మండల కేంద్రమైన రాపూరులోని శ్రీశ్రీ మహా విష్ణువు, శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి వారి ఆలయంలో మండల కాల అన్నదాన కార్యక్రమంలో బాగంగా 32వ రోజైన ఆదివారం భక్తి శ్రద్దలతో అయ్యప్ప స్వామి, గోవింద స్వామి, శివ స్వామి మాలాధరణ చేసిన స్వాములకు, మద్యాహ్న బిక్ష కార్యక్రమం నిర్వహించారు. కార్తీక మాసం సందర్భంగా ఉదయం గణపతి హోమం, అయ్యప్ప స్వామి వారికి అభిషేకం నిర్వహించారు. కార్తీక మాసంలో ప్రతి రోజు ఆలయంలో గణపతి హోమం, సాయంత్రం అకాశదీపం ప్రజ్వలన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. అనంతరం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం మహావిష్ణువు స్వామి వారి ధ్వజస్థంభం వద్ద అకాశ దీపం పెట్టారు. పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామి వారికి పూజలు నిర్వహించారు. ఈ బిక్ష కార్యక్రమానికి ఉభయదాతలుగా రాపూరుకు చెందిన దగుమాటి ద్వారకా తిరుమల రెడ్డి, నిరజ, నాగ హర్షిత, కావ్యశ్రీలు వ్యవహరించారు. పలువురు అయ్యప్ప,గోవింద, శివ స్వాములు, భక్తులు తదితరులు స్వామి వారి భిక్ష స్వీకరించారు. స్వాములకు భిక్ష దాతలకు ఆలయ అర్చక స్వామి రాముమిశ్ర స్వామి వారి తీర్థ ప్రసాదాలను, వేదమంత్రాలతో అశీర్వచనాలు ఆందజేశారు.

## నందవరం వద్ద ఆటోను ఢీకొన్న సిమెంట్ లారీ

**- 12 మందికి గాయాలు - నలుగురి పరిస్థితి విషమంగా**




**మర్రిపాడు, నవంబరు 16, ప్రభాతవార్త :** మర్రిపాడు మండలం నందవరం క్రాస్‌రోడ్డు జాతీయ రహదారిపై ఆదివారం కూలీలతో వెళుతున్న ఆటోను సిమెంట్ ట్యాంకర్ లారీ ఢీకొట్టింది. 12 మంది కూలీలతో వెళుతున్న ఆటో ఆత్మకూరు మండలం బంట్లపలి నుంచి వింజమూరు మండలం నల్లగొండ్లకు జామాయిల్ నాట్లు కసం వెళుతోందని ఆటో నందవరం కూడలి వద్దకు రాగా సిమెంట్ లారీ ఢీకొటిందని దాంతో ఆటో తిరగబడిందని పోలీసులు తెలిపారు. 12 మంది కూలీలకు గాయాలు కాగా వారిని చికిత్సకై 108వాహనంలో ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వీరిలో నలుగురి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. వారిని మెరుగైన చికిత్సకై నెల్లూరు ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వారిని ఆసుపత్రిలో ఆత్మకూరు సిఐ గంగాధర్, మర్రిపాడు ఎస్ఐ శ్రీనివాసరావులు పరామర్శించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నామని ఎస్ఐ శ్రీనివాసరావ్ తెలిపారు.

## 30లోపు స్మార్ట్ రేషన్ కార్డులు తీసుకోవాలి





**నెల్లూరు అగ్రికల్చర్, నవంబర్ 16, ప్రభాతవార్త :** ప్రభుత్వం అందిస్తున్న స్మార్ట్ రేషన్ కార్డులను ఈనెల 30 లోపు లబ్దిదారులు తీసుకోని పక్షంలో ఆ కార్డులను రద్దు చేస్తామని నెల్లూరు అర్బన్ తహసీల్దార్ షఫీ మాలిక్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మూడు నెలలుగా రేషన్ సరుకులు తీసుకోకుండా ఉన్న వారి రేషన్ కార్డులను కూడా రద్దు చేయబోతున్నట్లు చెప్పారు. ఈకేవైసీ పూర్తి చేయని స్మార్ట్ రేషన్ కార్డుదారులు త్వరలో ఈకేవైసీ చేసుకోవాలన్నారు. స్మార్ట్ రేషన్ కార్డు అవసరం లేని వారు ఎమ్మార్వో కార్యాలయంలో అప్పగించాలని అలా కాకుండా రేషన్ కార్డును దుర్వినియోగం చేస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## ఆంధ్రరాష్ట్ర పరిశ్రమల వరదకు సిద్దంగా ఉంది

**- కూటమి ప్రభుత్వం బంగారు అవకాశాలు తీసుకొచ్చింది - సీఐఐ సమ్మిట్‌తో ఏపీలో 1.25 లక్షల కోట్లు పెట్టుబడులు - షేక్ అబ్దుల్ అజీజ్, ఏపీ వక్ఫ్‌బోర్డు చైర్మన్, నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు**



**నెల్లూరు,నవంబర్ 16, ప్రబాతవార్త - వైద్యం :** విశాఖపట్నంలో నిర్వహించిన సీఐఐ సమ్మిట్‌తో రాష్ట్రానికి అపూర్వమైన స్పందన లభిం చిందని, ఆంధ్ర రాష్ట్రం పరిశ్రమల వరదకు సిద్దంగా ఉందని ఏపీ వక్ఫ్ బోర్డు చైర్మన్, నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన విడుదల చేసిన ప్రకటనలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ మళ్లీ పెట్టుబడిదారుల తొలి గమ్యస్థానంగా నిలుస్తోందని ధీమా వ్య క్తం చేశారు. తాజా సీఐఐ సమ్మిట్‌లో వచ్చిన పెట్టుబడుల ప్రతిపాదనలు ఈ విష యాన్ని మరోసారి నిరూపించాయని తెలిపారు. సమ్మిట్‌లో మొత్తం 1.25 లక్షల కోట్లకు పైగా పెట్టుబడి ప్రతిపాదనలు నమోదయ్యాయని, దేశ విదేశాల నుంచి 113 ప్రముఖ సంస్థలు పాల్గొని ఆసక్తి వ్యక్తప రిచాయని తెలిపారు. అందులో 27 అంతర్జాతీయ కంపెనీలు ప్రత్యేక దృష్టి సారించాయని అన్నారు. మేడిన్ ఏపీ బ్రాండ్‌పై పెట్టుబడి దారుల ఆసక్తి గత సంవత్సరంతో పోలిస్తే 37 శాతం అధికమైందని అన్నా రు. నెల్లూరు సహా దక్షిణ ఆంధ్ర ప్రదేశ్ ప్రాంతాలకు రబోయే ప్రాజెక్టుల వల్ల 18 లక్షల ఉద్యోగాలు , కొత్త పరి శ్రమలు, సప్లై చేయి విస్తరణ, ఎగుమతి అవకాశాలు ఏర్పడనున్నాయని తెలిపారు. సంస్థలతో ప్రభుత్వం జరిపిన సమన్వయం, పారదర్శక విధానాలు, వేగవంతమైన అనుమతులు ఇవన్నీ పెట్టుబడి దారులకు ఏపీ పై మరింత విశ్వాసాన్ని కలిగించాయని పేర్కొన్నారు. ఈ ఏడాది జరిగిన సీఐఐ సమ్మిట్ ఆంధ్రప్రదేశ్‌కు పరి శ్రమల స్వర్ణయుగం ప్రారంభమయ్యే సంకేతం అని, కూటమి ప్రభుత్వం బంగారు అవకాశాలు తీస ుకొచ్చి ందని అన్నారు. చంద్రబాబు నాయకత్వంలో తీసుకున్న నిర్ణయాలు రాబోయే సంవత్సరంలో ఏపీని దేశంలో అగ్ర పారిశ్రామిక రాష్ట్రంగా నిలబెట్టనున్నాయని వ్యాఖ్యానించారు.

## సాగునీరు విడుదల చేయకపోతే కార్యాలయం ను ముట్టడిస్తాం




**బిట్రగుంట నవంబర్ 16 ప్రభాతవార్త:** సోమశిల జలాలను రేపటిలోగా కావలి కెనాల్ కు విడుదల చేయకపోతే రైతులతో కలిసి సోమశిల ప్రాజెక్ట్ కార్యాలయం ను ముట్టడిస్తామని మండల వైసీపీ కన్వీనర్ ఎం. వీరరఘు హెచ్చరించారు. మండల వైసీపీ కార్యాలయం లో ఆదివారం విలేకరుల సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అదును దాటిపోతున్న ఇంతవరకు కావలి కాలువకు నీరు విడుదల చేయకపోవటాన్ని తప్పుపడుతూ రైతులు అధికారులు,అధికార పార్టీ నాయకుల పై ఆగ్రహం వ్యక్త ంచేస్తున్నారని ఆరోపించారు. తక్షణమే కావలి కాలువకు నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేసారు. గత ప్రభుత్వ హయాంలో రైతులకు సబ్సిడీ పైన విత్తనాలు, నష్టపరిహారం చెల్లిం చేవారన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని గాలికి వదిలేసిందని విమర్శించారు. ఈ కార్య క్రమంలో వైఎస్ఆర్సి పి రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి కర్తం. సురేందర్ రెడ్డి, వైఎస్ఆర్సి పి సీని యర్ నాయకులు సుందరగిరి వారికండ్రిక సర్పంచ్ ఉప్పాల మాచర్ల,తాళ్లూరు ఎంపీటీసీ అమిరిశెట్టి వెంక య్య,పాపన మల్లారెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి మేకల శ్రీనివాసులు ఒట్టురు మాల్యాద్రి,రైతు నాయకులు పెళ్ళ కూరు మోహన్ రెడ్డి,ఎంపీటీసీ సభ్యులు సుందర్రాజు నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు ఏ. కళ్యాణ కుమార్ ట్రేడ్ యూనియన్ నాయకులు సూరపనేని శ్రీనివాసులు, గోపిశెట్టి వెంకయ్య, తోటపల్లి సాగ ర్,బత్తల మహేంద్ర, ప్రవీణ్ కుమార్,దేవరకొండ వరుణ్,గుత్తి సుధాకర్, పూతల ప్రసాద్, గంగపట్ల పాప య్య, పేరం మాల్యాద్రి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## బోగోలు లో అలహరి జన్మదిన వేడుకలు




**బిట్రగుంట నవంబర్ 16 ప్రభాతవార్త:** కావలి నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జి అలహరి సుధాకర్ జన్మదిన వేడుకలు మండల జనసేన పార్టీ అధ్యక్షుడు తిరుమల శెట్టి వెంకటేష్ ఆధ్వ ర్యంలో బోగోలు సెంటర్ లోని అంబేద్కర్ విగ్ర హం వద్ద ఆదివారం జనసేన పార్టీ మండల క మిటీ నాయకులు,మరియు కూటమి ప్రభుత్వ నాయకులు మండల నాయకులు,అందరూ కలిసి నిర్వహించారు. ఈ కార్యక్రమం లో టీడీపీ మండల అధ్య క్షుడు మాలేపాటి నాగేశ్వరరావు ,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి సుధీర్ బాబు,బీజేపీ నేత నూకసాని శ్రీని వాస్ యాదవ్,జనసేన పార్టీ మండల కమిటీ సభ్యులు కార్తీక్, సురేష్, కొడింగారి శ్రీనివా సులు,కాలేబు, రవి,యాలపల్లి శీను, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



**బిట్రగుంట నవంబర్ 16 ప్రభాతవార్త:** బోగోలు పంచాయతీ లోని చెంచులక్ష్మిపురం గ్రామంలో ఆదివారం జరిగిన అల్లూరు మండల పరిషత్ అధ్యక్షురాలు శశిరేఖ వివాహ వేడుకలో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి పాల్గొన్నారు. దర్శి గుంట వెంకయ్య, కస్తూరి గార్ల కుమార్తె అయిన శశిరేఖరవి వివాహం లో ఆయన పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారి దాంపత్య జీవితం సుఖశాంతులతో నిండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సోమశిల ప్రాజెక్ట్ కమిటీ మాజీ చైర్మన్ కండ్లగుంట మధు బాబు నాయుడు,మండల టీడీపీ అధ్యక్షుడు నాగేశ్వరరావు, నాగులవరం ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం అధ్యక్షులు చిలకపాటి వెంకటేశ్వర్లు, లేలపల్లి సుధీర్ , ఐటీడీపీ అధ్యక్షులు గోచిపాతల సంజయ్, బోగిరి ప్రభాకర్ విశ్రాంత ఉపాద్యాయుడు బుద్దయ్య, పులివెందల వినోద్, ఎండ్లూరి నాగేంద్రబాబు. తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## ఇద్దరు ఎమ్మెల్యేల కృషితోనే కావలి కాలువ పూడికతీత: పులిగుంట



**జలదంకి, నవంబర్16, ప్రభాతవార్త:** జలదంకి మండలం చినక్రాక బాలన్సి ంగ్ రాజర్వాయర్ దిగువ భాగాన కావలి కాలువ ఆయకట్టు రైతాంగానికి సక్రమంగ సాగునీరు పారుదల కావడంలేదని కావలి,ఉదయగిరి శాసనసభ్యులు దగ్గుమాటి వెంకటకృష్ణారెడ్డి,కాకర్ల సురేష్‌లు సంయుక్త కృషిచేసినందునే ఈరోజు కాలువ పూడికతీత పనులు ప్రారంభమయ్యాయని సోమశిలప్రాజెక్ట్ వైస్ చైర్మన్ పులిగుంట మధుమోహన్‌రెడ్డి,మాజి చైర్మన్ కండ్లగుంట మధుబాబునాయుడులు పేర్కొన్నారు.ఆదివారం కావలి కాలువ పూడికతీత పనులను వారు ప్రారంభించారు.ఈసందర్భంగ మాట్లాడుతు మొన్న ఐఎబి సమావేశంలో కావ్యా కృష్ణారెడ్డి,కాకర్ల సురేష్‌లు జిల్లాకలెక్టర్ హిమాన్షుశుక్లా,అలాగే ఇరిగేషన్ సిఇ,ఎస్ఇలతో ప్రత్యేకంగ మాట్లాడి కాలువ సిబిఆర్ దిగువ బాగాన 16కొలోమీటర్ల వరకు పూడిపోయివుందని వివరించి పూడికతీత ఆవశ్యకతను గూర్చి వివరించారన్నారు.దీంతో నిదులు మంజూరు కావడం పనులు ప్రారంభించడం జరిగిందన్నారు.ప్రస్తుతం 7మిషన్లతో పనులు చేపట్టివున్నామని వీలైనంత త్వరగ పనులు పూర్తిచేసి ఆయకట్టుకు నీరందిస్తామని చెప్పారు.ప్రస్తుతం చెరువులకింద ఆయకట్ట రైతులరు నారుమడులకు ఎలాంటి ఇబ్బందిలేదని కాని కావలి కాలువ కింద ఉన్న రైతాంగం నారుమడులు పోసివున్నారని వారికి నీరు అత్యవసరమని కావున త్వరగ పనులు పూర్తిచేసి నీరందించాలన్న సంకల్పంతో వున్నామన్నారు.మాప్రభుత్వం రైతు పక్షపాతమని ఆదిగ రైతు శ్రేయస్సు దృష్ట్యా తగు విదంగ చర్యలు చేపడుతున్నామని వివరించారు.అంతకు ముందు కాలువపై పూజలు చేసిన అనంతరం మిషన్‌తో పనులు ప్రారంభించారు.ఈకార్యక్రమంలో సోమశిల డిఇలు శరత్,మదుసూదన్‌రావు,ఎఇలు,అలాగే టిడిపి నేతలు రామ్‌ప్రసాద్,భాస్కర్‌రెడ్డి కాలువ పరిదిలోని నీటిసంఘ అద్యక్షులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ని సార్లు చెప్పాలి మీకు.. మీరు మారరా..



**కోవూరు,నవంబం16 ప్రభాతవార్త :** కోవూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో రౌడీలుగా, కేడీలుగా, అనుమానితులుగా రికార్డులకెక్కిన వారు ఎన్నిసార్లు చెప్పినా తీరు మార్చుకోకపోతే ఎలా అంటూ రూరల్ డీఎస్పీ ఘట్టమనేని శ్రీనివాస్ తీవ్రస్థాయిలో హెచ్చరించారు. కోవూరులోని పోలీస్‌స్టేషన్‌లో ఆదివారం రౌడీ మేళా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలిసో తెలియకో తప్పులు చేసి ఉంటారని, ఇకనైనా వాటిని సరిదిద్దుకుని సన్మార్గంలో బుద్ధిగా బతికేలా సమాజంలో కలిసి పోవాలన్నారు. మీరు మారితేనే మీ బతుకులు బాగుడతాయని ఈ సందర్భంగా ఆయన వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో కోవూరు ఎస్సై ముత్యాలరావు, ట్రైనీ ఎస్సై గోవర్ధనగిరి, తదితరులు ఉన్నారు.

## భారత వేదాంతం .. భాగవతాతత్వాలు అవినాభావ సంబంధం



**కోవూరు, నవంబం16 ప్రభాతవార్త :** ఈ సృష్టిలో భారత వేదాంతం .. భాగవతాతత్వాలు అవినాభావ సంబంధాలు కలిగి ఉన్నాయని అంతిమంగా అనంత విశ్వంలో కలిసిపోతాయని వేదాంత జ్ఞాన రత్న బ్రహ్మశ్రీ జ్ఞాన చైతన్యానంద స్వామి అన్నారు. కోవూరు మండలం ఇనమడుగు గ్రామంలో వెలసి ఉన్న శ్రీ సత్యానంద ఆశ్రమంలో భాగవతా సప్తాహ కార్యక్రమం సందర్భంగా ఆదివారం భక్తులకు ఆయన పలు విషయాలపై అవగాహన కల్పించారు. ఈ అనంత విశ్వంలో గుడిలో ఉన్న దేవుని కొలతలు ఉన్నాయి కానీ సృష్టిలో మనలో ఉన్న దేవునికి కొలతలు లేవన్నారు. రూపము లేనిదే భదవంతుని చెవి ద్వారా వినాలి.. కంటి ద్వారా చూడాలి.. నోటి ద్వారా పలకాలి అనే మంచి విషయాలను పూర్తిస్థాయిలో అవగాహన చేసుకోవాలన్నారు. భాగవతం భారత వేదాంత తత్వాలకు విరుద్ధంగా కాకుండా సమాంతరంగా ఉన్నతమైన సత్యాలను వివరిస్తుందన్నారు. శరీరం మనస్సు మాటలతో భగవంతుని సేవించడమే స్వచ్ఛమైన భక్తి సేవ అన్నారు. ఈ సూక్తులు భౌతిక ప్రపంచ గ్రంథాల నుంచి విముక్తిని పొంది భగవంతుని చేరుకోవడానికి మార్గాలను సూచిస్తాయన్నారు. ఈ సందర్భంగా ఆశ్రమ పీఠాధిపతి శ్రీ శ్రీహరి తీర్థస్వామీజీ భాగవతా సప్తాహలోని పలు ఘట్టాలను భక్తులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆస్థాన పండితులు విద్వాన్ డాక్టర్ చీమకుర్తి వెంకటేశ్వరరావు, ఆశ్రమ కార్యదర్శి నాగేశ్వరరావు, శ్రీ పురుషోత్తమ తీర్థ స్వామీజీ, రామానంద తీర్థ స్వామీజీ, భక్తులు ఉన్నారు.

## ఐటిడిపి మండల అధ్యక్షులుగా రవి నియామకం

**విడవలూరు, నవంబర్ 16 ప్రభాతవార్త:** మండలంలోని రామతీర్థం గ్రామానికి చెందిన శ్రీహరికోట రవి ఐ టి డి పి విడవలూరు మండల అధ్యక్షులుగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అనుసరిస్తూ తనకు అప్పగించిన బాధ్యతను పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తామన్నారు. తెలుగుదేశం పార్టీలో చిత్తశుద్ధితో పని చేస్తున్న కార్యకర్తలను గుర్తించి తనకు టిడిపిలో సముచిత పదవి ఎమ్మెల్యే అండతో లభించిందన్నారు. తనకు సహకరించిన మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## నేడు భారీస్థాయిలో అన్నదానం



**కోవూరు, నవంబం16 ప్రభాతవార్త :** కోవూరులోని గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ కామాక్షి సమేత మల్లికార్జున స్వామి దేవస్థానంలో కార్తీక మాస చివరి సోమవారం సందర్భంగా ఆల యంలో స్వామివారికి సాంప్రదాయబద్దంగా పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు విశ్వనాథం సుబ్బరామయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం దేవాలయంలో ఆయన మాట్లాడుతూ కార్తీక మాస ఆఖరి సోమవారం సందర్భంగా గుడి ప్రాంగణంలో భారీస్థాయిలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం జరుగు తుందని, సాయంత్రం స్వామివారికి వంద కిలోలతో బస్మాభిషేకం, పల్లకి సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## ఘనంగా 58వ గ్రంధాలయ వారోత్సవాలు



**రాపూరు, నవంబరు16ప్రభాతవార్త :** మండల కేంద్రమైన రాపూరులోని ప్రభుత్వ గ్రంధాలయంలో 58వ గ్రంధాలయ వారోత్స వాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఇందులో బాగంగా గ్రంధాలయ ఉద్యమకారుల్లో ప్రముఖులైన ఎస్ ఆర్ రంగనాధన్ చేసిన సేవలను గుర్తు చేసుకోని ప్రతి విద్యార్థినీ,విద్యార్థులు ఆయను ఆదర్శంగా తీసుకోని ముందుకు నడవాలని అలాగే గ్రంధాలయానికి కోంత సమయం కేటాయించాలని సిద్దవరం ప్రభుత్వ ఉపాధ్యాయులు కె.వి నాగేశ్వర రావు విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో ఉయ్యాలపల్లి పంచాయితీ కార్యదర్శి ఆర్ వెంకటేశ్వర్లు, జాగృతి వ్యవస్థాపక ఆధ్యక్షుడు ఎస్సార్ పంతులు, గ్రంధాలయ అధికారి ఎ. అంజయ్య,సహాయకుడు కె. వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

## దేవస్థానం సమస్యలను రాజకీయం చేయొద్దు : చైర్మన్ సురేష్




**విడవలూరు,నవంబర్ 16 ప్రభావవార్త:** మండలంలోని రామతీర్థం రామలింగేశ్వర స్వామి ఆలయంలో శనివారం ఓ వ్యక్తి అర్ధనగ్నంతో, అసభ్య పదజాలంతో భక్తులను ఇబ్బందులకు గురి చేశాడని ఆలయ చైర్మన్ అత్తిరాల సురేష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడుతూ పవిత్రమైన దేవస్థానంకి ఎంతోమంది భక్తులు పరిసర ప్రాంతాలు ఉండే రావడం జరుగుతుంది. ఓ వ్యక్తి మద్యం సేవించి హిందూ సంప్రదాయాలను తప్పుడు పదజాలం వాడుతూ ప్రశ్నించిన వారిపై దురుసుగా ప్రవర్తించడం అతనికి భక్తులు దేహ శుద్ధి చేశారన్నారు. ఆలయంలో జరిగిన సంఘటనని కొంతమంది రాజకీయాలకు దిద్దుతూ తప్పు చేసిన వాళ్ళని సమర్థించడం సరైన విధానం కాదన్నారు. ఈ సమస్యను స్థానిక పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి చేరుకొని ఆ వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు పొన్నాడి చంద్రశేఖర్, కడియాల రాము, రాగాల వెంకట రమణయ్య, హిందూ సంఘాలు ఏపురు హరిప్రసాద్, ఆర్ఎస్ఎస్ వెంకటరమణ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సంఘమేశ్వరునికి కార్తీకమాస నాల్గోవ సోమవారం సందర్బంగా విశేష పూజలు



**మనుబోలు నవంబర్ 16 ప్రభాతవార్త :** బద్దవోలు క్రాస్‌రోడ్డు సమీపాన పరుశరాముని చే ప్రతిష్టించబడిన శ్రీ సంగమేశ్వరస్వామి ఆలయంలో నేడు కార్తీక మాసం నాల్గోవ సోమవారం సందర్భంగా సాయంత్రం ప్రదోష కాలంలో స్వామి వారికి మహాన్యాస పూర్వ క ఏకాదశ రుద్రాభిషేకం,అన్నాభిషేకం, నిర్వహిం చబడును. అలాగే 100 అడుగుల స్వామి యొక్క శివలింగ ప్రతిమా స్వరూపానికి సహప్రదీపాలంకరణ సేవా నిర్వహించడం జరుగుతుందని ఆలయ అర్చకులు సర్వేపల్లి ఫణేంద్ర శర్మ తెలిపారు. అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించబడును కావున మాలధరణ భక్తులు ప్రజలు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామి వారిని దర్శించి స్వామి వారి యొక్క తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని పిలుపునిచ్చారు.

## బుద్ధ విహార్ నందు పుస్తక ఆవిష్కరణ



**కావలి, నవంబర్16, ప్రభాతవార్త:** కావలి అంబేద్కర్ నగర్ నందుగల బుద్ధ విహార్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం బొర్రా గోవర్ధన్ రచించిన దమ్మ తేజ, ధర్మ వీణ, ధర్మ సారం అనే పుస్తకాలను హరి ప్రసాద్ బోది విహార్ సభ్యులు, విద్యార్థులతో కలిసి ఘనంగా ఆవిష్కరించడం జరిగింది. అనం తరం హరిప్రసాద్ బోధిని బుద్ధ విహార్ నందు దుశ్యాలవాలతో ఘనంగా సత్కరిం చడం జరిగింది. ఈ ఆవిష్కరణలో ఉపాసిక, ఉపాసకులు సంఘ జ్యోతి, పూజల జయప్రకాష్,డాక్టర్ శివప్రసాద్,పూజల మమత,జ్యోతి,వంశి బోధి, కావలి జీవన్ బోధి మరియు బుద్ధ విహార విద్యార్థులు పాల్గొన్నారు.

## మోడరన్ ఐ హాస్పిటల్ వారిచే ఉచిత కంటి వైద్య శిబిర





**కావలి, నవంబర్ 16, ప్రభాతవార్త:** ప్రముఖ కంటి వైద్యశాల డాక్టర్ పి.ఎల్.రావు మోడరన్ ఐ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ సెంటర్ వారిచే ప్రపంచ డయాబెటిక్ రెటినోపతి దినోత్సవం సందర్భంగా ఆదివారం కావలి పట్టణంలోని ఎల్.కె.ఆర్ విశ్వదయ బాలుర ఉన్నతపాఠశాల నందు ఉచిత డయాబెటిస్ (మధుమేహం),కంటి వైద్య శిబిరమును నిర్వహించడం జరిగింది.ఈ వైద్య శిబిరమునందు డాక్టర్ హెచ్. భారతి,డాక్టర్ ఓ.రేవన రెడ్డి,డాక్టర్ డి.లావణ్య,డాక్టర్ ఏ. ఉమాచంద్,డాక్టర్ జి.విష్ణు తేజ,డాక్టర్ పి.చిన్నయిలు పాల్గొని రోగులను పరీక్షించి తగిన సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ వైద్య శిబిరం నందు 300 మందిరోగులను పరీక్షించి వారిలో 145 మందికి డయాబెటిక్ రెటినోపతి సమస్య ఉన్నట్లుగా గుర్తించడంజరిగింది. రోగులకు ఉచితముగా కంటి పరీక్షల నిర్వహణ మందులు ఉచితంగా పంపిణీ చేసి వైద్య సలహాలు ఇవ్వడంజరిగింది. పాఠశాల కరస్పాండెంట్ వై.విజయ శంకర్ రెడ్డి నిర్వహణలో జరిగింది.

## భక్తిశ్రద్ధలతో ఆర్యవైశ్య సంఘం కార్తీక మన సమారాధన





**కావలి, నవంబర్ 16, ప్రభాతవార్త:** కావలి మండల ఆర్యవైశ్య సంఘం కార్తిక వన సమారాధన కార్యక్రమం కావలి సమీపంలోని ముంగమూరు క్రాస్ రోడ్ లోని వనమిత్ర నందు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు తటవర్తి రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్తీక వనభోజన మహోత్సవం ఆదివారం అంగరంగ వైభవంగా అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐదు అడుగుల శివలింగాన్ని రుద్రాక్షలతో ప్రతిష్టించి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి ఆర్యవైశ్య నాయకులు ఘన స్వాగతం పలికారు.పెనుగొండ పీఠాధిపతి బాలస్వామీజీ చేతుల మీదుగా నిర్వహించిన శివ పూజ పలు పూజ కార్యక్రమాలలో ఎమ్మెల్యే దగుమాటి పాల్గొని స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నారు.కావలి నియోజకవర్గం ప్రజలు సంతోషంగా ఉండాలని స్వామివారిని ఎమ్మెల్యే కోరడం జరిగింది.వేద మంత్రోచ్చారణల మధ్య శివలింగాభిషేకం,దీపారాధన కార్యక్రమాలు భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించాయి. భక్తులతో కలిసి కోటి దీపోత్సవ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు.18 రకాల పూజలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించడం జరిగింది.అనంతరం అధికారులతో కలిసి కార్తీక మాసం సందర్భంగా వనమిత్రలో మొక్కలను నాటడం జరిగింది. చిన్నారులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలు ఎంతగానో అలరించాయి.ఈ కార్యక్రమంలో కుటుంబ సమేతంగా ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.ఆధ్యాత్మికత వాతావరణం నెలకొంది. ఆర్యవైశ్యుల కార్తీక మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించిన ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు తటవర్తి రమేష్ వారి బృందాన్ని ఎమ్మెల్యే అభినందించారు.ఆర్యవైశ్యులకు ఎల్లవేళలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ ప్రాంతమంతా భక్తి వాతావరణంలో భారీ జన సందోహం మధ్య విజయవంతంగా ముగిసింది.వేలాదిమంది ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు, పెద్దలు, మహిళలు, చిన్నారులు మహోత్సవానికి భారీగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కాపు భవనానికి 25 లక్షలు ప్రకటించిన ఎమ్మెల్యే



**కావలి, నవంబర్ 16, ప్రభాతవార్త:**ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం కావలిలో కాపు భవనం నిర్మాణానికి 25లక్షల రూపాయలను విరాళం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నానన్నాని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి మరోసారి కాపు సోదరులకు గుర్తు చేశారు.కావలి పట్టణంలోని ఏటూరి రామిరెడ్డి తోటలో కాపుల కార్తీక వనభోజన మహోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే దగుమాటికి ఆహ్వాన కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. చిన్నారుల నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. పలు రంగాల్లో విశిష్ట ప్రతిభ కనబరచిన వారికి ఎమ్మెల్యే చేతుల మీదుగా సత్కరించి మోమెంటోలు అందజేశారు.అనంతరం ఆహ్వాన కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్రిష్ణారెడ్డి మాట్లాడారు కాపు సమాజం సేవా తత్వం,ధైర్యం,నిబద్ధతకు ప్రతీక అని గుర్తుచేశారు. చరిత్రపరంగా ప్రజలను రక్షించిన ధీశాలి కులం కాపులన్నారు. అందుకే ఎక్కువ మంది కాపులు సైన్యం,పోలీస్ శాఖల్లో ప్రముఖ స్థానాల్లో ఉన్నారన్నారు. కావలిలో సామాజిక సమగ్రత,కుల సంఘీభావం మరింత బలపడాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.రాజకీయాలు పక్కన పెట్టి, కాపు సమాజం ఒక్క వేదికపై కలిసి ఉండాలని,అదే నిజమైన శివపార్వతుల ఆశీస్సులకు అర్హతని అన్నారు. నన్ను సొంత బిడ్డలా ఆదరించి ఎమ్మెల్యే గా చేసిన ఋణం మర్చిపోలేనన్నారు.ఈ కార్యక్రమంలో కాపు సోదరులు, మహిళలు, యువత పాల్గొన్నారు

## పురంధరపురం సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్‌కి అంతరాయం

**బుచ్చి నవంబర్ 16 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మండలం పురంధరపురం వద్ద ఉన్న 33/ 11 కెవి సబ్‌స్టేషన్ లో కొత్త ఇ.సి.బి ఏర్పాటు చేస్తున్నందువల్ల సోమవారం 17 వ తేది ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు విద్యుత్‌కి అంతరాయం ఏర్పడుతుందని ట్రాన్స్‌కో ఏఇ తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

# ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో పరమేశ్వరుడికి అన్నాభిషేకం





- ఈకార్యక్రమంలో పాల్గొనడం నా పూర్వ జన్మ సుకృతం
- చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళీ



**బుచ్చి నవంబర్ 16 ప్రభాతవార్త** కార్తీక మాసం పురస్కరించుకొని బుచ్చిరెడ్డిపాళెంలోని ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో పరమేశ్వరుడికి అన్నాభిషేకం, సాలగ్రా మాలతో పూజా ,వన బోజన కార్యక్రమాలు అత్యంతవేడుకగా నిర్వహంచారు. ఈకార్యక్రమ నిర్వాహకులుగా తెల్లనాకుల సుబారావు,తటవర్తి శ్రీనివాసులు,మెంటా ఆనంద్ వ్యవహారించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళీ, సిఐ శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు.సురేష్‌స్వామి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. స్వామి వారికి ప్రత్యేకాభిషేకాలు నిర్వహించారు. అనంతరం చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళీ మాట్లాడుతు గత 20 సంవత్సరాల నుండి ఆర్యవైశ్యులు కార్తిక మాసంలో కనిగిరి రిజర్వాయర్ వద్ద ఈకార్యక్రమంలో నిర్వహించడం అభినందనీయమని అన్నారు. అనంతో శివలింగాన్ని ఏర్పాటు చేసి, సాలగ్రామాలతో పూజ నిర్వహించడం ఈకార్యక్రమంలో నేను పాల్గొనడం పూర్వ జన్మ సుకృతంగా భావిస్తున్నానని అన్నారు. అలాగే ఆమె రిజర్వాయర్ శ్రీ కాళహస్తీశ్వర సుందరేశ్వరస్వామి వారికి అభిషేకం నిర్వహించారు. కుమారస్వామి పూజా కార్యక్రమాలు నిర్వహించి ఆశీర్వదం ఇచ్చారు. చైర్మన్ సుప్రజా మురళీ,సిఐ శ్రీనివాసులురెడ్డి కార్తీకదీపాన్ని వెలిగించారు.అనంతరం యువకులు హరహర.... మహదేవ అంటు భక్తి పారవశ్యంతో గంగాహారతి చేసి కార్తీక దీపాన్ని రిజర్వాయర్‌లో వదిలారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్ రాచూరు సత్యనారాయణ ,ఆర్యవైశ్య సోదరులు ఇనుగూరు శ్రీనివాసులు,దర్శిబాలు, కనిగెల్పుల సురేష్, దర్శి వెంకటేశ్వర్లు, సిద్దివిఘ్నేశ్వరస్వామి ఆలయం చైర్మన్ చెంగలరావు, యూత్ ఇనుగూరు సునీల్, యేల్చూరు సురేష్,గుబ్బా సత్యం,గాదంశెట్టి ఆదినారాయణ గునుపూడి వెంకట్రామయ్య,ఇనుగూరు బాలు, పలువురు పాల్గొన్నారు.

## నెల్లూరు జిల్లా స్విమ్మింగ్ జట్ల ఎంపిక



**నెల్లూరు సిటీ, నవంబర్ 16, ప్రభా తవార్త** 22,23వ తేదీలో వైజాగ్‌లో జరిగే 10వ సబ్ జూనియర్ జూనియర్ రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొనే నెల్లూరు జిల్లా సిమ్మింగ్ జట్లను ఆదివారం గంటలకు స్థానిక ఏసి సుబ్బారావు స్టేడియం స్విమ్మింగ్ పూల్ నందు ఎంపికలు నిర్వహించడం జరిగింది. ఈ ఎంపికలకు సుమారు 20 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ ఎంపికలను అధ్యక్ష కార్యదర్శులు కే. సనత్ కుమార్, సుంకర మధు ఆధ్వర్యంలో నెల్లూరు జిల్లా స్టేడియం సిమ్మింగ్ కోచ్ డి.నాగరాజు నిర్వహించారు. విజే తలుగా గ్రూప్ 1లో పి. మణికంత, ఎన్. గణేష్, బి. హిమనీష్ కే. ధన్య శ్రీ, గ్రూప్‌లో ఏస్డి. ఫర్హాన్, స్మతేష్,ఎస్. ఇవెంజిలిన్, గ్రూప్ 3లో కె. లక్ష్మినారాయణ, ఏస్డి.మొహమ్మద్, ఎస్.పెరసిస్, ఎల్.తులసిలు వైజాగ్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు సెలెక్ట్ చేసినట్టు అధ్యక్ష కార్యదర్శులు సుంకర మధు, కే.సనత్ కుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

## గ్రంధాలయ రంగానికి కృషి చేసిన హనీయులకు నివాళి




**నెల్లూరు, నవంబర్ 17, ప్రభాతవార్త –వైద్యం** జిల్లా కేంద్ర గ్రంధాలయంలో ఆదివారం గ్రంధాలయ ఉద్యమంలో విరివిగా పాల్గొని గ్రంధాలయ రంగానికి ఇతోధికంగా కృషి చేసిన మహనీయులు అయ్యంకి వెంకట రమణయ్య, గాడిచర్ల హరిసర్వోత్తమరావు, పాతూరి నాగభూషణం, గ్రంధాలయ శాస్త్ర రంగంలో కృషి సల్పిన మహనీయుడు ఎస్ఆర్ రంగనాథన్ వంటి మహనీయులకు ముందుగా నివాళులర్పించి అనంతరం వారోత్సవాల సభను నిర్వహించుట జరిగింది. ఈ రోజు సభలో ముఖ్య వక్త రిటైర్డ్ తహసీల్దార్ ప్రముఖ రచయిత పొట్లూరి సుబ్రహ్మణ్యం భారతీయ ప్రసిద్ధ రచయితలు వారి రచనల గురించి మాట్లాడుతూ బెంగాలీ రచయిత బంకిమ్ చంద్ర చటర్జీ తన ఆనంద మఠ్ పుస్తకంలో రచించిన వందేమాతరం గీతం మన తొలి జాతీయ గీతంగా దేశాన్నంతటిని ఒకే తాటిపైకి తెచ్చిందని అలాగే రవీంద్రుని జన మన గీతం మన జాతీయ గీతంగా గొప్పగా వెలుగొందుతుందని, శరత్ చంద్ర రచనలు బెంగాల్‌లో ఎంత ప్రాచుర్యం పొందయో తెలుగులోనూ అంతకు మించి ప్రాచుర్యం పొంది శరత్‌బాబు తెలుగు రచయిత అన్నంతగా వారి రచనలు అందరి ఇళ్లలోనూ గ్రంధాలయాల్లోను చోటుచేసుకున్నట్లు వివరించారు. ఈ సభలో రిటైర్డ్ తహసీల్దార్ శ్రీనివాసులు, విశ్రాంత గ్రంధాలయ అధికారి ఎం.వెంకటేశ్వర్‌రావు తదితరులు ప్రసంగించిన ఈ సాహితీ సభలో వక్తలందరికి పుస్తకాలు బహుకరించడం సభికులందరిని అల్లరించింది. ఈ సందర్భంగా గ్రంధాలయ సంస్థ కార్యదర్శి కుమార్ రాజా, గ్రంధాలయ ఉద్యమం ప్రాముఖ్యత అలాగే వారోత్సవాల ఆవశ్యకత వివరించారు. ఎంతో మంది పాఠకులు పెద్దలు పాల్గొన్న ఈ నాటి సభ ఉపగ్రంద పాలకులు ఎస్.సునీత వందనసమర్పణతో ముగిసింది.

## రహదారి సౌకర్యం కల్పించండి



**వింజమూరు, నవంబర్ 16, ప్రభాతవార్త** మండలం ఒన్నోరప్పపాలెం గ్రామానికి రహదారి సౌకర్యం కల్పించాలని ఆ గ్రామస్తులు కోఉకుంటున్నారు. గ్రామం నుండి వింజమూరు, గొట్టిగుండాల ప్రధాన రహ దారులకి రావడానికి ఎంతో ఇబ్బందికరంగా ఉందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. గతంలో ఉన్న రోడ్డుకు ఇటీవల కాలంలో క్వారీ దస్టుతో గుంతలను పూడ్చారు. అయినా అందులో ఉన్న రాళ్లన్నీ కూడా తేలి వాహనాలు నడిచేందుకు ఇబ్బందికరంగా ఉందని ఎప్పుడు ఎక్కడ వాహన స్పీడ్ అవుతుందని భయంగా నడపాల్సి వస్తుందని అభిప్రాయపడుతున్నారు. సుమారు రెండు కిలోమీటర్ల దూరం ఉన్న ఈ రహదారిని ఏర్పాటు చేసినట్లయితే గ్రామస్తులకు ఎంతో సౌకర్యవ ంతంగా ఉంటుందని, కనుక సంబంధిత అధికారులు పరిశీలించి ఈ గ్రామ ప్రజల సమస్యను పరిష్కరించేందుకు కృషి చేయగలరని వేడుకుంటున్నారు.

## హౌసింగ్ బోర్డు కాలనీలో కొత్త పార్కు ప్రారంభం



**నెల్లూరు రూరల్, నవంబర్ 16, ప్రభాతవార్త** నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో 28వ డివిజన్ హౌసింగ్ బోర్డు కాలనీ అభివృద్ధికి మరో ముఖ్యమైన మైలురాలు చేరింది. 24 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన పార్కును టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి నేడు ప్రజల వినియోగానికి అందు బాటులో తీసుకువచ్చారు. ఈ సందర్భంగా గిరిధర్‌రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత 28వ డివిజన్ అభివృద్ధికి ఇప్పటి వరకు 2 కోట్ల 40 లక్షల రూపాయల నిధులను వినియోగించామని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, నిరంతరం ప్రజల్లో ఉంటూ సమస్యలను పరిష్కరిస్తున్న రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పట్ల ప్రజలు మద్దతు ఇదే విధంగా కొనసాగాలన్నారు. అలాగే రూరల్ ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి ప్రత్యేక చొరవతో నియోజకవర్గంలోని 26 డివిజన్లలో 17 ఎకరాల ప్రభుత్వ భూమిపై 6 కోట్లు 70 లక్షల రూపాయల వ్యయంతో ప్రహరి గోడలు నిర్మించి, 300 కోట్ల విలువైన ప్రభుత్వ భూములను కబ్జా దారుల నుండి రక్షించడంలో ప్రభుత్వం విజయవంతమైందని తెలిపారు. పార్కుల అభివృద్ధిలో భాగంగా 26 డివిజన్లలో 35 లక్షల రూపాయలతో, 2,370 మొక్కలు నాటే కార్యక్రమం ప్రారంభించామని, మొక్కలను సంరక్షించడం ప్రతి పౌరుడి బాధ్యతగా భావించాలని కోరారు. పార్కుల పరిరక్షణలో స్థానిక ప్రజలు, వాకర్స్ అసోసియేషన్లు, రెసిడెన్షియల్ వెల్ఫేర్ సంఘాలు సమిష్టిగా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కో క్లస్టర్ ఇన్‌చార్జి తిప్పిరెడ్డి మమతారెడ్డి, 28వ డివిజన్ కార్పొరేటర్ చెక్క అహల్య, డివిజన్ టీడీపీ అధ్యక్షుడు చెక్క సాయి సునీల్, మహిళా అధ్యక్షురాలు తోట శోభారాణి, తదితర టీడీపీ నాయకులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రంథాలయం జీవన పురోగతికి సోపానం





**కోవూరు, నవంబం16 ప్రభాతవార్త :** గ్రంథాలయాలు విజ్ఞాన బాండాగారాలు అని సాధారణ వ్యక్తులను అసాధారణ వ్యక్తులుగా మార్చే పరిస్థితి ఒక గ్రంథాలయంలోనే ఉంటుందని డిప్యూటీ డీఈవో వెంకటేశ్వర నాయక్ అన్నారు. కోవూరులోని పచ్చిపాల శంకర్‌రెడ్డి శాఖా గ్రంథాలయంలో ఆదివారం గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు పలు విషయాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ప్రాథమిక దశ నుంచి పుస్తక పఠనంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. పుస్తక పఠనంతో ఎంతో జ్ఞానం సంపాదించవచ్చని ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు తెలిపారు. మహనీయుల చరిత్రకారుల ఎన్నో పుస్తకాలు గ్రంథాలయంలో లభ్యమవుతాయని, వాటిని పూర్తిగా ప్రతి విద్యార్థి ఆకళింపు చేసుకోవాలన్నారు. అంతకుముందు గ్రంథాలయ ఉద్యమకారులు ఐఎన్‌జీ వెంకటరమణయ్య, ఎస్ఆర్ రంగనాథన్‌ల గొప్పదనాన్ని విద్యార్థులకు వివరించి గ్రంథాలయం స్థాపించుటకు వారు చేసిన కృషిని వివరించారు. ఆ వమనీయుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ జె. సురేంద్రరెడ్డి, రిటైర్డ్ ఎంపీడీవో జయరామయ్య, జన విజ్ఞాన వేదిక ప్రధాన కార్యదర్శి శైల, ఉపాధ్యాయులు భాస్కర్‌రావు, వెంకయ్య, రహంతుల్లా, రంగారెడ్డి, పాఠకులు ఆర్. సత్యనారాయణ, ఏ. శ్రీనివాసులురెడ్డి , తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ డీఈవోను గ్రంథాలయం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించి సన్మానం చేశారు.

## చంద్రబాబు బ్రాండ్ ఇమేజ్, లోకేష్ కృషితో రాష్ట్రానికి పెట్టుబడుల వెల్లువ



**కోవూరు, నవంబం16 ప్రభాతవార్త :** ప్రపంచ వ్యాప్తంగా ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఉన్న బ్రాండ్ ఇమేజ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కృషి ఫలితంగా విశాఖలో రెండు రోజుల పాటు జరిగిన భాగస్వామ్య సదస్సులో అంచనాలకు మించి పెట్టుబడులు వచ్చాయని జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లురెడ్డి అన్నారు. కోవూరులోని పార్టీ కార్యాలయంలో ఆదివారం ఆయన మాట్లాడుతూ ఈ సదస్సు ద్వారా రాష్ట్రానికి 10 లక్షల కోట్లు పెట్టుబడులు వస్తాయని అంచనాలు వేయగా.. అంతకు మించి 13.26 లక్షల కోట్ల విలువ చేసే పెట్టుబడులకు సంబంధించి 613 ఒప్పందాలు కూడా ప్రభుత్వం చేసుకోవడం జరిగిందన్నారు. దీని ద్వారా రాష్ట్రంలో 16.31 లక్షల మందికి ఉపాధి దొరుకుతుందన్నారు. వైసీపీ పాలనలో ఏపీ అంటేనే వణికిపోయి రాష్ట్రానికి విడిచిపోయిన పారిశ్రామికవేత్తలు సైతం ఈ భాగస్వామ్య సదస్సు ద్వారా మరలా ఏపీకి బారులు తీరారన్నారు. ఈ సదస్సు వలన రాష్ట్ర రూపురేఖలు పూర్తిగా మారిపోతాయన్నారు. భారతదేశ చరిత్రలోనే ఇంత తక్కువ కాలంలో ఇంత పెద్ద ఎత్తున పెట్టుబడులు రావడం గతంలో ఎప్పుడూ జరగలేదని, ఇందుకు కారణమైన ముఖ్యమంత్రికి, ఐటీశాఖ మంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఈ సదస్సును విజయవంతం చేయడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలుపుతున్నామన్నారు.

## పీటర్‌సన్ కాలువ బ్రిడ్జి నిర్మాణంలో వేమిరెడ్డి దంపతుల చొరవ




**కోవూరు, నవంబం16 ప్రభాతవార్త :** కోవూరు పట్టణంలోని బజారు సెంటర్ ప్రాంతంలో ఉన్న పీటర్ కెనాల్‌పై రూ. 50 లక్షలతో నూతన బ్రిడ్జి పనులు చేపట్టేందుకు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిల చొరవతో పనులు ప్రారంభం అయ్యాయని పట్టణ పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి అన్నారు. స్థానిక పీటర్ సన్ కాలువ వద్ద ఆదివారం ఆయన మాట్లాడుతూ ఈ బ్రిడ్జి నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తిచేసేలా సంబంధిత అధికారులు చొరవ తీసుకుంటున్నారన్నారు. ఈ బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తయ్యే వరకు ప్రజలు అసౌకర్యానికి గురి కాకుండా ఇతర మార్గాల గుండా రాకపోకలు సాగించాలన్నారు. గత ఎన్నికల సమయంలో ఈ పీటర్‌సన్ కాలువను చూసిన ప్రశాంతిరెడ్డి తాను విజయం సాధించిన తర్వాత ఈ బ్రిడ్జి నిర్మాణం చేపడతానని హామీ ఇచ్చారని, ప్రస్తుతం దానిని నెరవేర్చారన్నారు. గత ప్రభుత్వంలో ఈ కాలువ నుంచి సాయిబాబా గుడి వరకు డబుల్ రోడ్డు శాంక్షన్ అయినప్పటికీ అప్పటి నేతలు ఈ పనులు జరగకుండా వదిలి వేశారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీనాయకులు టవికుమార్,సాధిక్,ఉన్నారు.

